సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
మంగళవారం, 27 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 148
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

హైదరాబద్,మే26(సాక్ష్యం): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ

మిగతా 2 లో..



## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య
అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన

న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు.

మిగతా 2 లో..

# భర్తీకి గ్రీన్ సిగ్నల్

## త్వరలోనే పీసీసీ కార్యవర్గ కూర్పు
## మంత్రివర్గ విస్తరణకు కూడా రాహుల్ ఓకే
## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉ ఒటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉ న్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ-అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో..



# చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

## ఐదురోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్,మే26(సాక్ష్యం): హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు- నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్,

మిగతా 2 లో..

# ముంబైలో జడివానతో అతలాకుతలం

- 107 సంవత్సరాల రికార్డు బ్రేక్
- హైదరాబాద్‌లోనూ భారీ వర్షం
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు
- రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

ముంబై,మే26(సాక్ష్యం): ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల

మిగతా 3 లో..



## కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు



కాళేశ్వరం,మే26(సాక్ష్యం): కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమ వారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు

మిగతా 2 లో..

## పాక్‌కు గూఢర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు

మిగతా 2 లో..

# 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అన్నారు
- పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా?
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,మే26(సాక్ష్యం): కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉ త్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను

మిగతా 3 లో..

# ద్వేషంతో బతుకుతోంది

## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్‌లో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

గాంధీనగర్,మే26(సాక్ష్యం): భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ. 24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని

మిగతా 2 లో..



## ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

హైదరాబాద్, మే26(సాక్ష్యం): భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే

మిగతా 2 లో..

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో

# మనదే విజయం

## ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
## గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
## కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

హైదరాబాద్,మే26(సాక్ష్యం): తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని

మిగతా 2 లో..



# సంపాదకీయం


## ధాన్యం కొనుగోళ్లు మిథ్య !

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విధానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

## కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి..

ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు- చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు- చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.



# ద్వేషంతో బతుకుతోంది

మొదటిపేజీ తరువాయి..

తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా



మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు-చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది.

ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# భర్తీకి గ్రీన్ సిగ్నల్



మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ- ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

# చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా



మొదటిపేజీ తరువాయి..

శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు- మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు- , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్ట్రన్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో
# మనదే విజయం




మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు-పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు.

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీ-వల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీ-వల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు-న్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు- ఇటీ-వల ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే. వారం వ్యవధిలో 750 మంది కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బాహల్ కీలక సూచనలు చేశారు.కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పిన ఆయన.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పరిశీలి స్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిఎంఆర్ చీఫ్ సూచించారు.

## అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

## ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

మొదటిపేజీ తరువాయి..

నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు- ఆయన తెలిపారు.

## పాక్‌కు గూఢర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

మొదటిపేజీ తరువాయి..

అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత




సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్‌ఐఎ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

# 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం..



గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

# ముంబైలో జడివానతో అతలాకుతలం



మొదటిపేజీ తరువాయి..

తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లు-గా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు- వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా లముంబయిలోని అనేక లోతట్టు- ప్రాంతాలతో పాటు- రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు- వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి. రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.



# బిజెపిపై విమర్శలకు దిగిన కేటీఆర్

హైదరాబాద్,మే26(సాక్ష్యం): బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు- ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు- చేయాలనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# తెలుగు వర్సిటీ కోర్సులకు అడ్మిషన్లు

హైదరాబాద్,మే26(సాక్ష్యం): సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం – చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర- పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు.

# క్రిమినల్‌ను పట్టుకోవడానికి వెళ్లి మృత్యువాత

## కానిస్టేబుల్‌పై దుండగుల కాల్పులు

న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): ఘజియాబాద్‌లో వాంటెడ్ క్రిమినల్‌ను పట్టుకోడానికి వెళ్లిన నోయిడా పోలీసు బృందంపై నేరస్థుడి సహచరులు కాల్పులు జరుపగా ఓ 28 ఏళ్ల కానిస్టేబుల్ చనిపోయాడు. మసూరి ప్రాంతంలోని నహల్ గ్రామంలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. నోయిడాలోని ఓ దోపిడి కేసులో ఖదీర్ కావలసిన నేరస్థుడు. అతడిని పట్టుకోడానికి పోలీస్ బృందం వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. తలకు తుపాకీ గాయం కావడంతో కానిస్టేబుల్ సౌరభ్ కుమార్ దేశ్‌వాల్‌ను యశోద ఆసుపత్రికి తరలించగా, ఆయన అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. కానిస్టేబుల్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని గౌతం బుద్ధా నగర్ కమిషనరేట్ ప్రతినిధి తెలిపారు. ఈ ఘటనలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు సచిన్ రాథి, ఉదిత్ సింగ్, సుమిత్, నిఖిల్ కూడా గాయపడ్డారు. ఇదిలావుండగా గౌతం బుద్ధ నగర్ కమిషనర్ లక్ష్మీ సింగ్ తన జీతం నుంచి లక్ష రూపాయలను దేశ్‌వాల్ కుటు-ంబసభ్యులకు ప్రకటించారు. అంతేకాక జిల్లాలోని ప్రతి పోలీస్ తన జీతం నుంచి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తారని కూడా తెలిపారు. కాగా గందరగోళం పరిస్థితిలో ఖదీర్ తప్పించుకున్నాడు, అయితే అతడిని తర్వాత మళ్లీ పట్టు-కున్నారు. ఇప్పుడు కస్టడీలోనే ఉన్నాడు. అతడిపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి. పోలీసులపై దాడిచేసిన ఖదీర్ సోదరుడు ఆదిల్, ఇంకా దాడిలో పాల్గొన్న ఇతరుల కోసం పోలీసులు వెతుకుతున్నారు.

# అందాల పోటీలకు 200 కోట్లు

## రైతన్నలకు మాత్రం మొండిచేయి

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు

సిద్దిపేట,మే26(సాక్ష్యం): అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.





**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
తార్నాక బ్రాంచ్, 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్ తార్నాక, స్ట్రీట్ నం.01, హైదరాబాద్-500017

అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు శ్రీమతి నాగపురి విజయలక్ష్మి (రుణగ్రహీత), శ్రీ నాగపురి సదానందం (సహ-రుణగ్రహీత) మరియు శ్రీ టి. నారాయణ (గ్యారంటర్) నుండి 26-05-2025 నాటికి రూ. 44,07,026/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఏడు వేల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి రికవరీ కోసం, 03-07-2025న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం ఇ-వేలం నిర్వహించడం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటర్ కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తిని అమ్మడం జరుగుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు నోటీసు ఇవ్వబడుతోంది.
రిజర్వ్ ధర **రూ. 50,00,000/- (రూపాయలు యాభై లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 5,00,000/- (రూపాయలు ఐదు లక్షలు మాత్రమే)**

**ఆస్తి యొక్క వివరణ**
తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ గ్రామం & మునిసిపాలిటి, శ్రీ నగర్ కాలనీ (హనుమాన్ నగర్), పిన్‌కోడ్-500039 వద్ద సర్వే నెం.836 లోని ప్లాట్ నెం.17 & 18 సౌత్ పార్ట్‌లోని 8-27/17 (కొత్త ఇంటి నెం.2-11-122/హెచ్) నివాస గృహం, 240 చదరపు గజాల విస్తీర్ణంలో 140 చదరపు గజాలు లేదా 117.04 చదరపు మీటర్లు, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1100 చదరపు అడుగులు, దీని సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.18 ఉత్తరం భాగం దక్షిణం: పొరుగువారి ఇల్లు (ప్లాట్ నెం.16) తూర్పు: పొరుగువారి ఇల్లు (ప్లాట్ నెం.21 & 22) పశ్చిమం: 20 అడుగుల వెడల్పు గల రోడ్డు. ఎన్‌కంబ్రెన్స్: నిల్
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ https://www.canfinhomes.com/SearchAuction.aspxలో అందించబడ్డాయి.
ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: www.bankeauctionwizard.com

తేది: 26.05.2025
ప్రదేశం: తార్నాక, సికింద్రాబాద్
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.



**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
ఖమ్మం బ్రాంచ్
ఫోన్ నం: 08742-298955, మొబైల్ నం:: 7625079213
ఇ-మెయిల్: : khammam@canfinhomes.com

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**
అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]

అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, 04-07-2025న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం ఇ-వేలం నిర్వహించడం ద్వారా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన **రూ.57,25,883/- (రూపాయలు యాభై ఏడు లక్షల ఇరవై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై మూడు మాత్రమే)** రికవరీ కోసం ఇ-వేలం నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. షేక్ పాషా మియా (దివంగత) తండ్రి రంజాన్ అలీ మరియు షేక్ షమీమ్ బేగం షేక్ పాషా మియా, మరియు అన్ని చట్టపరమైన వారసులకు, 27-05-2025 నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి.
రిజర్వ్ ధర **రూ.53,60,000/- (రూపాయలు యాభై మూడు లక్షలు అరవై వేలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ.5,36,000/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై ఆరు వేలు మాత్రమే)**

**ఆస్తి యొక్క వివరణ**
ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ రామ్ నగర్ రోడ్ నెం.13, పిజెఆర్ నగర్ ధంసలపురం వద్ద ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు ఖమ్మం మరియు ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్ ఖమ్మం వద్ద 20-7-41/1/a/1, r.s.no.63/c, ప్లాట్ నెం.3 భాగంలో ఉన్న నివాస గృహం, 166.66-00 చదరపు గజాల విస్తీర్ణంలో 139-34 చదరపు మీటర్లకు సమానం, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.3 పార్ట్, పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.3 పార్ట్, దక్షిణం: ప్లాట్ నెం.3/a.

తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్: నిల్

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ https://www.canfinhomes.com/SearchAuction.aspxలో అందించబడ్డాయి.
ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: www.bankeauctionwizard.com

తేది: 27.05.2025
ప్రదేశం: ఖమ్మం
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.



इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD
**సంగారెడ్డి బ్రాంచ్ సంగారెడ్డి**

**స్వాధీనతా ప్రకటన {రూల్-8(1)}**
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, రుణగ్రహీతలు మరియు హామీదారులకు **04.10.2023 తేదీన** డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. (1) రుణగ్రహీత: **శ్రీమతి తాటికొండ కృష్ణవేణి D/o తమినేని లింగారెడ్డి చిరునామా 1:** ప్లాట్ నం. 35, సురక్ష కాలనీ, చందా నగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500050 **చిరునామా 2:** H.No. 115, శాంతి శ్రీనగర్, అమీన్‌పూర్, పటాన్‌చెరువు మండలం, సంగారెడ్డి- 502032 (2) సహ-రుణగ్రహీత: శ్రీ **తాటికొండ సన్ని అలియాస్ సన్నీ కుమార్ S/o తాటికొండ ఆనంద్ రావు చిరునామా1**: ప్లాట్ నెం.35, సురక్షా కాలనీ, చందా నగర్, శేరిలింగంపల్లి,హైదరాబాద్-500050 **చిరునామా 2:** H.No. 115, శ్రీనగర్, అమీన్‌పూర్, పటాన్‌చెరువు మండలం, సంగారెడ్డి- 502032 (3)హామీదారు : **శ్రీ తమ్మినేని నారాయణ రెడ్డి S/o T బాలి రెడ్డి** R/o ప్లాట్ నెం. 262, సాయి కాలనీ, బీరంగూడ, అశోక్ నగర్, తెలంగాణ-500050 మా సంగారెడ్డి బ్రాంచితో నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ. 1362441/- (రూ. పదమూడు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల నలభై ఒకటి మాత్రమే) 18/02/2025 నాటికి,** ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు అదనపు వడ్డీ మరియు ఖర్చుతో చెల్లించాల్సిందిగా కోరడం జరిగింది.
రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **2025 మే 21వ తేదీన,** పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **18/02/2025 నాటికి 1362441/- (రూ. పదమూడు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల నలభై ఒకటి మాత్రమే)** మొత్తానికి ఇండియన్ బ్యాంక్ ఛార్జీకి లోబడి ఉంటాయి మరియు దానిపై ముమ్మందు వడ్డీ, ఖర్చు మరియు ఛార్జీలు ఉంటాయి.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలు మరియు సెక్యూరిటీలపై మీ విమోచన హక్కులతో వ్యవహరించే దాని కింద రూపొందించబడిన నిబంధనలను మేము దృష్టికి తీసుకువస్తాము."

**స్థిరాస్తి యొక్క వివరణ**
తెలంగాణ రాష్ట్రం, పూర్వపు మెదక్ జిల్లా, సంగారెడ్డి జిల్లా, శాంతిశ్రీ నగర్ వద్ద సర్వే నంబర్లు 107 & 108 లోని ప్లాట్ నంబర్ 115, 200 చదరపు గజాలు లేదా 166.66 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది మరియు దానిపై 1062.50 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రస్తుతం తాటికొండ కృష్ణవేణికి చెందిన ఇల్లు భూమి మొత్తం, ఉంది మరియు సరిహద్దులు:- ఉత్తరం: 40' వెడల్పు గల రహదారి దక్షిణం: ప్లాట్ నంబర్ 94, తూర్పు: ప్లాట్ నంబర్ 114, పశ్చిమం: ప్లాట్ నంబర్ 116.

తేది: 21/05/2025
ప్రదేశం: కరీంనగర్
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్



**CHANGE OF NAME**
I TADANKI V S USHA RANI alias TADANKI VENKATA SRILAKSHI USHA RANI D/O T V S Chandra Murthy, R/O 2-2-1130/1, Flat No. 3, Digavalli Mansion, Musheerabad, New Nallakunta, Hyderabad, Andhra Pradesh - 500044, have changed my name and shall hereafter be known as USHA TADANKI.



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచి కార్యాలయం: డి.నం. 4-116/1/307, 3వ అంతస్తు, రాయ్‌చాందని స్క్వేర్, కోకాపేట్, నార్సింగి మున్సిపాలిటీ, హైదరాబాద్, తెలంగాణ-500075
బ్రాంచి కార్యాలయం: 3వ అంతస్తు, డి.నం. 5-111/1, షాప్-1, కెవిఎల్ఎస్ ప్లాజీ, టిజిపిడిసిఎల్ సబ్ స్టేషన్ దగ్గర, సంజీవ్ నగర్, సంగారెడ్డి, తెలంగాణ-502001

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు
క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు రిజర్వ్ ధర (దయచేసి క్రింద పట్టిక చూడండి)కు కొనుగోలు చేయడానికి ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు . ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | ఆస్మామా బేగం (రుణగ్రహీత) మొహమ్మద్ అబూబాకర్ (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHNDH00001400594/ LHNDH00001400595 | హౌజ్ బియరింగ్ నం. 3-బి/1/5/3/ఎ/1 (పిటిన్ నం. 1194031900), ప్లాట్ నం. 53 పార్ట్, సర్వే నం. 16, 23, 24, 25 మరియు 26, యెర్రకుంట, కొత్తపేట్ విలేజ్, బాలాపూర్ మండలం, జల్‌పల్లి మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ | రూ. 33,77, 204/- మే 15, 2025 | రూ. 20,00, 000/- / రూ. 2,00, 000/- | జూన్ 06, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 13, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 12, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 2 | బండి ప్రతిభ (రుణగ్రహీత) హరీష్ నాయుడు బండి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHNDH00001474070 | ఫ్లాట్ నం. 307, 3వ అంతస్తు, ఇం.నం. 5-14/139/307/ఎ/1, ఎన్.ఎం.ఆర్ అపార్ట్‌మెంట్స్, నీలాద్రి బ్లాక్-3, ఫ్లాట్ నం.03, సర్వే నం. 139 పార్ట్, అమీన్‌పూర్ గ్రామం మరియు మండలం, జిహెచ్ఎంసి అమీన్‌పూర్ మున్సిపాలిటీ క్రింద, సంగారెడ్డి జిల్లా | రూ. 35,98, 408/- మే 15, 2025 | రూ. 18,50, 000/- / రూ. 1,85, 000/- | జూన్ 06, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 13, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 12, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జూన్ 12, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జూన్ 12, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.
తనిఖీ, అమ్మకం నిబంధనలు మరియు షరతులు లేదా బిడ్‌ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : మే 27, 2025
ప్రదేశం : రంగారెడ్డి, సంగారెడ్డి
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో సజావుగా సేవలు అందాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**మంథని ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

మంథని, 26 మే, సాక్ష్యం:
ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు సుమారు 250 మంది ఔట్ పేషంట్ సేవలు అందుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ ఓపి సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను రాయాలని , అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆటంకం లేకుండా మంచి వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**25 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు....**

**గోదావరిఖని, 26 మే 2025 సాక్ష్యం.**
గోదావరిఖనిలోని సెక్రెడ్ హార్ట్ హై స్కూల్ 2000 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రైవేట్



ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో ఉద్యోగాలు,వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవన స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగాగడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానంచేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### – అదనపు కలెక్టర్ వేణు

**పెద్దపల్లి, 26 మే, సాక్ష్యం:**
ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సి.లక్ష్మి తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.



ఎన్ టి పి సి నారాశాలపల్లి కు చెందిన ఎస్. ప్రవీణ్ రామగుండం ఎన్టిపిసి నిర్మాణంలో తమ భూములు పోయినందున నాన్న గారికి ఉద్యోగం ఇచ్చారని, తన తండ్రి కిడ్నీ ఫెయిల్యూర్ కారణంగా జులై 9,2024న మరణించారని, తనకు వారసత్వంగా ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ఇవ్వడం లేదని తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎన్.టీ.పి.సి, వారధి అధికారులకు రాస్తూ విచారణ చేపట్టి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అదుపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం 10వ వార్డు రంగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రజలు నివాస గృహాల సముదాయం మధ్యలో నుండి జియో సెల్ టవర్ తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాలకుర్తి మండలం బిమ్లా నాయక్ తండాకు చెందిన బి.అంజి కుమార్ తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేని కారణంగా రెండు సంవత్సరాలుగా మూసివేసి ఉందని, దీనిని గ్రామ గ్రంథాలయం గా వినియోగించుకొనుటకు అనుమతించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు**

**స్థానిక యువత నైపుణ్యం పెంపొందించి పరిశ్రమల స్థాపనకు కృషి**

**డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్, ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి**

**మంథని, 26 మే, సాక్ష్యం:**
ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలో బాస్ డిపో సమీపంలో డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ %ఉ% ఇన్నోవేషన్ సెంటర్ ను రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, టీ వర్క్స్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో %న%విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉ



న్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైపింగ్ %ఉ% ఇన్నోవేషన్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. మంథని పట్టణంలో టీ వర్క్స్ బృందం నుంచి 3 శిక్షకులను నియమిస్తామని, భావితరాలకు విజ్ఞాన నిలయం గా మంథని ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోటో టైపింగ్ %ఉ% ఇన్నోవేషన్ సెంటర్ ను పరిశీలించేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా వీటిని వినియోగించుకోవాలని అన్నారు. రైతులకు ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి వారికి వచ్చే వివిధ ఆలోచనలు కూడా కార్యరూపం దాల్చేందుకు సహకారం అందిస్తామని అన్నారు. ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ కు దాదాపు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతమైన మంథనిలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ తీసుకొని వచ్చామని, భవిష్యత్తులో ఇక్కడ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చూపించి అనేక కంపెనీలను తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రోజు వారి జీవనంలో మనకు ఉన్న అనేక సమస్యలను సాంకేతికతను వినియోగించి చిన్న చిన్న మార్పులు చేస్తే పరిష్కారం అవుతాయని మనకు ఆలోచన వస్తుందని, అటువంటి ఆలోచనలను వాస్తవ రూపంలో దాల్చేందుకు సహకారం అందించే దిశగా టీ వర్క్స్, డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ బృందం ఆధ్వర్యంలో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలను ఇక్కడ ఉన్న ప్రోటో టైపింగ్ యంత్రాల , మెషిన్స్ ద్వారా తయారీకి ప్రయత్నిస్తామని అన్నారు. రోజువారి సమస్యల పరిష్కారం ఆలోచనలు ముందుగా చిన్న స్థాయిలో తయారుచేసి సరిగ్గా పని చేసినట్లయితే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కూడా సహకారం అందుతుందని అన్నారు. డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ కు వయసుతో సంబంధం లేకుండా వినూత్న ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చి వినియోగించుకోవాలని




కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సంచాలకులు జోగేందర్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతరం కమ్యూనిస్టు ఉద్యమంలోకి రావాలి

### – సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు బిరెడ్డి సాంబశివ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (సాక్ష్యం న్యూస్):
నేడు దేశంలో పాలకులు మత పబ్బం గడుపుకుంటున్నారని పాలకుల విధానాలపై మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయి ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. రానున్న కాలంలో




ఛాందసవాదం రాజకీయాలు కొనసాగుతున్న సందర్భంలో ఈ సంకష్టమైన రాజకీయ పరిస్థితులను ఎదిరించటానికి యువతరం రాజకీయాల్లోకి రావాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బిరెడ్డి సాంబశివ అన్నారు. జిల్లా రాజకీయ తరగతుల్లో భాగంగా సోమవారం రెండో రోజు భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర , గత పోరాటాల అనుభవాలు అనే అంశంపై క్లాసు బోధించారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అభివృద్ధి కోసం పోటీ పడుతుండగా మనదేశంలో కులాలు, మతాలు ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి యువత ఉగ్రవాదం వైపు అడుగులు వేస్తున్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆకలి దరిద్రం పేదరికం అంటరానితనం అసమానతలు ఎదుర్కొంటున్న యువత గత్యంతరం లేని పరిస్థితులలో చెడుదోవ పడుతున్నపరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదనంత పెట్టుబడిదారులకు భూస్వాములకు దరతత్వం చేస్తున్న పాలకులు ప్రజల సమస్యలను పరిష్కరించలేక పోతున్నాయన వివరించారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కొంతమేరకు ఉద్యోగాలు భర్తీ చేసిన, బయ్యారం లాంటి ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాలు పెద్ద ఎత్తున ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గుణగంటి రాజన్న, సూర్నపుసోమయ్య, కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకురాలు కందనూరి కవిత, గార్ల మండల కార్యదర్శి అలువాల సత్యవతి, మరిపెడ మండల కార్యదర్శి ఉండగాని మధుసూదన్,బాణాలరాజన్న, దుండి వీరన్న,జిన్నాలచ్చయ్య, బోడపట్లరాజశేఖర్, కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్‌లో భారీ ధర్నా

అల్వాల్ , మే 26 (సాక్ష్యం న్యూస్):
ప్రజా సమస్యలు పరిష్కరించడానికి తాము ఎప్పుడు ముందుంటామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ చెప్పారు . సోమవారం మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు, సాయి రెడ్డి నగర్ కాలనీ, చుట్టుపక్కల ఉన్న అనేక కాలనీల నివాసితులు చేసిన అభ్యర్థన మేరకు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి, డంపింగ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ కార్యకలాపాలను తనిఖీ చేయడానికి, స్థలాన్ని పరిశీలించడానికి ఆ ప్రదేశాన్ని సందర్శించామని ఆయన చెప్పారు ప్రస్తుతం డంప్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ కోసం భారీ షెడ్ నిర్మాణం జరుగుతోంది. మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో, ఆ స్థలంలో అన్ని నిర్మాణ కార్యకలాపాలను నిలిపివేయాలని సంబంధిత అధికారులను అభ్యర్థించామని, మా అభ్యర్థనకు ప్రతిస్పందిస్తూ, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కూడా ఆ ప్రదేశానికి వచ్చి తదుపరి నోటీసు వచ్చే వరకు నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారికంగా ఆదేశాలు జారీ చేశారని వివరించారు. ఈ డంపింగ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ డివిజన్ 133 పరిధిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల కోసం మాత్రమే ఖచ్చితంగా ఉపయోగించబడుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర డివిజన్ల నుండి వ్యర్థాలను డంప్ చేయడానికి దీనిని ఉపయోగించబోమని నేను వ్యక్తిగతంగా నివాసితులకు హామీ ఇచ్చానని జితేంద్రనాథ్ తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు త్వరలో ఈ స్థలాన్ని స్వయంగా సందర్శిస్తారని, సంఘం లేవనెత్తిన అన్ని చట్టబద్ధమైన సమస్యలకు పూర్తి మద్దతు ఇస్తామని నివాసితులకు తెలిపారు. కార్యక్రమం లో సాయి రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు దిలీప్, లక్ష్మీ ఎన్క్లేవ్ అధ్యక్షుడు రాజేష్, లక్ష్మీ ఎన్క్లేవ్ ఫేజ్ 2, శ్రీ సాయి ఎన్క్లేవ్, మధుర నగర్, ఖారా□నా, గోపాల్ నగర్, గణేష్ ఎన్క్లేవ్, తదితర కాలనీల అధ్యక్షులు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీకాంత్, బికె శ్రీనివాస్, శ్రీశైలం, ఉదయ్, భాస్కర్, వినోద్ యాదవ్, సంపత్, పిట్ల శ్రీనివాస్, ప్రవీణ్, సత్యనారాయణ, మహిళా నాయకులు, కేడర్ స్థానిక నివాసితులకు సంఘీభావం తెలిపారు. ప్రజలతో కలిసి నిలబడటానికి, వారి సమస్యలను నిజాయితీ, ఆవశ్యకత, జవాబుదారీతనంతో పరిష్కరించడానికి మేము కట్టుబడి ఉంటామని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర చెప్పారు.



## ప్రభుత్వ అనుమతులు లేని కిడ్స్ ప్లే స్కూల్స్ ను మూసివేయాలి

**స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమా ర్**

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :**
వరంగల్ హనుమకొండ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కిడ్స్ ప్లే స్కూల్స్ ను మూసివేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. కిడ్స్ ప్లే స్కూల్స్ ను మూసివేయాలని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్




,హనుమకొండ నగరం లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వీధి వీధికి ఒక కిడ్స్ ప్లే స్కూల్స్ ను నడిపిస్తున్న విద్యాశాఖాధికారులు ఎంఈఓ డీఈఓ లు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్లే కిడ్స్ స్కూల్స్ నడిపిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. అదేవిధంగా విద్యార్థులను,వారీ తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎల్ కేజీ, యూకేజీ, నర్సరీ లకే లక్షల ఫీజు వసూలు చేస్తున్నప్పటికి స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. స్కూల్ ఉండవలసిన ప్రాంతంలో ఉండకుండా ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ లో క్లాసులు చెప్తూ వారికి ఎటువంటి ఫైర్ సేఫ్టీ లేకుండానే ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు నడిపిస్తున్నారన్నారు. ప్రమాదవశాత్తు విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యులు అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. స్థానిక హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ కిడ్స్ ప్లే స్కూల్స్ ను తక్షణమే మూసివేయాలని ఈ సందర్భంగా మనవి చేశారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా డిఇఓ మరియు ఎం ఈ ఓ లకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. హనుమకొండ జిల్లా కమిటీ నాయకులు చెట్టుపల్లి శివకుమార్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సెక్రెటరీ నిర్వాకం.. పేద విద్యార్థులకు శాపం

**ఖమ్మం మే 26( సాక్ష్యం న్యూస్ ) :**
పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ ఇంటర్ అడ్మిషన్స్ కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను నిర్ధాక్షణ్యంగా తొలగించడం దుర్మార్గమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు విమర్శించారు. ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను



కొనసాగించాలని కోరుతూ పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఎస్ సీ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారు. ఆలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. తక్షణమే గురుకుల సెక్రటరీ వర్షిణిని తొలగించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కంటోన్మెంట్, మే 26 (సాక్ష్యం న్యూస్): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో మెప్మా అధికారులు, బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంలో భాగంగా కంటోన్మెంట్ మహిళలను కోటీశ్వరులను చేయడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా, బ్యాంకు అధికారులు, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను, వినియోగించుకునే విధానాన్ని మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకుంటే విజయం సాధించవచ్చని, సలహాలు, సూచనలు అందించడానికి అధికారులతో పాటు నేను కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు.
నేను కూడా వ్యాపారం చేసి విజయం సాధించానని వ్యాపారానికి సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్నా సలహాలు సూచనలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఆలోచనలు ఎప్పుడూ పెద్ద స్థాయిలో ఉండాలని, దానికి తగ్గటు పట్టుదల కృషి ఉంటే తప్పక విజయం సాధించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకునే వారికి అన్ని విధాల సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది, కుటుంబం బాగుంటేనే సమాజం బాగుటుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ మహిళల అభివృద్ధికి , సాధికారితకు పెద్ద పీటవేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఇక్కడి నాయకులకు, కంటోన్మెంట్ బోర్డు కు, రాష్ట్ర ప్రభుత్వానికి సమన్వయం లేక నిధులు తీసుకురాకపోవడంతో అభివృద్ధి వెనకబడిపోయిందని, కాని



ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని తాను నిరంతరం ముఖ్యమంత్రి తో, ఇతర మంత్రులతో సమన్వయం చేసుకుంటూ కంటోన్మెంట్ కు నిధులు తెచ్చుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మోప్మా పట్టణ మిషన్ కోఆర్టినేటర్ ప్రకాశ్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్టినేటర్ నర్సింహులు, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ రాజు నాయక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునంద తో పాటు పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు నాణ్యమైన విద్యకు నిలయాలు

– మండల విద్యాధికారి శంకర్

**సదాశివపేట(సాక్ష్యం న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నూతన విద్యార్థులనమోదు





కార్యక్రమం భాగంగా అంగన్‌వాడీ టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల, తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగిందని, తరువాత గ్రామంలో వీధి,వీధి తిరిగి నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులను, ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు సూచించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్కోటయ్య, తాజుద్దీన్,గోపాల్, నరేందర్ రాజ్, సిఆర్పి మల్లేశం, పిటిఐ శంకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# రుణాలు సద్వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట మే26( సాక్ష్యం న్యూస్ ) : మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు.
నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల మహిళా సమాఖ్య సమావేశం సోమవారం దుగ్గొండి మహిళా సమాఖ్య భవనంలో




జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు రూ.12 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధన్యత కల్పించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,ఏపీయం ,ఐకెపీ సిబ్బంది, మహిళలు పాల్గోన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (సాక్ష్యం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన ( 122 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

ఆర్డీవో, ఎంఆర్ఓకు ఎస్సీ కాలనీవాసుల వినతి

కోదాడ మే 26 (సాక్ష్యం)





మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం ఎస్సీ కాలనీవాసులు సోమవారం కోదాడ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణకు, ఎమ్మార్వోలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం తమ్మర గ్రామదళితుల కోసం రెవిన్యూ సర్వేనెంబర్ 446/అ2/3 లో 9 ఎకరాల 24 గంటల భూమిని ఇళ్ల స్థలాలకు ఇళ్లు నిర్మించేందుకు కొనుగోలు చేసిందని తెలిపారు అట్టి భూమిలో ఏడెకరాల చిల్లర భూమిలో ఇళ్లను నిర్మించి ఇళ్ల ప్లాట్లు ఇవ్వటం జరిగిందని దానిలో కొంత భూమి మిగలడంతో నాటి నుండి నేటి వరకు ఎస్సీ కాలనీ వాసులు పెంటదిబ్బలకు బహిర్ భూమికి గత 20 సంవత్సరాల నుండి వాడుకుంటున్నారని కాల క్రమంలో ప్రస్తుతం భూములకు ధరలు రావడంతో కనగాల కొండయ్య వారసులు వెంకటేశ్వరరావు కుమారులు కనగాల కొండయ్య, కనగాల పూర్ణయ్య అట్టి భూమిపై కన్ను వేసి కబ్జా చేసేందుకు ఆలోచనతో గ్రామములోని వ్యక్తులను భూమి పైకి వచ్చి ఎస్సీ కాలనీ వాసులపై దౌర్జన్యం చేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు అట్టి భూమిని కాలనీవాసులకి తగ్గాలని సోమవారం పెద్ద ఎత్తున పురుషులు మహిళలు కాలనీవాసులు ఆర్డిఓ ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు దీనిపై అధికారులు స్పందించి తప్పకుండా ఎస్సీ కాలనీ వాసులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నం జాన్ బాబు, సిద్దెల ప్రసాదు, వంగూరి వెంకటరత్నం గుండె రాజేష్, వంగూరి వెంకటి ,మంగళంపల్లి వెంకటేశ్వర్లు ,వంగూరు గోపి, చిన్నం వెంకటేష్ ,కురుమూర్తి శ్రీను, చిన్నం రవి, సిద్దెల కార్తీక్, మహిళలు సునీత ,నాగలక్ష్మి ,సునిత, చిట్టెమ్మ మార్తమ్మ మరియమ్మ సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# రాజస్థాన్ కోటలో మరో విద్యార్థి ఆత్మహత్య

జయపుర,మే26(సాక్ష్యం): పోటీ పరీక్షల శిక్షణకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నీట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 18 ఏళ్ల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. 2025లో ఇది 15 వ ఘటన కాగా, ఈ నెలలోనే రెండో ఆత్మహత్య. పోలీసుల కథనం ప్రకారం , జమ్ముకశ్మీర్‌కు చెందిన 18 ఏళ్ల విద్యార్థిని జీషాన్ నెల క్రితం కోటాకు వచ్చి.. ప్రతాప్ చౌరాహా ప్రాంతంలో పేయింగ్‌గెస్ట్‌గా ఉంటూ నీట్‌కు సిద్ధమవుతోంది. ఆదివారం సాయంత్రం ఆమె తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడింది. తరువాత వారు తిరిగి ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించక పోవడంతో విద్యార్థి స్నేహితురాలికి కాల్ చేశారు. ఆమె జీషాన్ గది వద్దకు వెళ్లగా లోపలి నుంచి గడియ వేసి ఉండడంతో ... ఇతరుల సాయంతో తలుపులు పగులగొట్టారు. అక్కడ ఆ విద్యార్థిని ఉరి వేసుకొని ఉండడంతోవెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మరో నీట్ అభ్యర్థి మే 3 న తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఇటీవల విద్యార్థుల బలవన్మరణాల కేసుపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు కోటా లోని పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది. ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందంటూ నిలదీసింది. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది.

# కెసిఆర్ ఎవ్వరినీ సరిగా నమ్మరు

నమ్మిన వారినీ ఎక్కువ కాలం ఉండనీయరు

కవిత విషయంలో ఎక్కడో తేడా వచ్చింది: ఈటెల

హైదరాబాద్,మే26(సాక్ష్యం): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. గులాబీ పార్టీలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఒకరిపై నెగటివ్ అభిప్రాయం పెంచుకుంటే ఇక ఆయనను ఒప్పించటం అసాధ్యమని



అన్నారు. కవిత విషయం లోనూ ఇదే జరిగింది అని భావిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తనకు తాను చక్రవర్తిలా భావిస్తారు. ఆయనను ఎవరు ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. ఆయన మాటే శాసనం, అని ఈటల వ్యాఖ్యానించారు. 20 ఏళ్ల పాటు కేసీఆర్‌తో పనిచేసిన అనుభవంతో మాట్లాడుతూ, అయన పక్కన ఉండటం అంటే పూర్తిగా ఆయన్ని అనుసరించాల్సిందే. ఆయన్ను విమర్శించినవారిని ఆయన సహించరు. అతని పాలన రాచరికపు ధోరణిలో సాగుతుందని ఆరోపించారు. కేసీఆర్ నమ్మినవారినే అవసరమైనప్పుడు వాడుకుని తరువాత వదిలేస్తారని, ఇదే ఆయన రాజకీయం కుదించడానికి కారణమైందన్నారు. కవిత విషయంలో కుటుంబంలో ఏదో తేడా వచ్చి ఉండొచ్చని, మళ్లీ కలవడానికి అవకాశం లేదని ఈటల స్పష్టం చేశారు. ఈటల తనను కేసీఆర్ ఎందుకు దూరం చేసుకున్నారన్న అంశంపై మాట్లాడుతూ, ఎవరో చెప్పిన మాటలపై నమ్మకంతోనే ఆయన నన్ను పక్కన పెట్టారు. ఇదే విధంగా హరీశ్ రావుతోనూ 2016 నుంచే ఇబ్బందులు నడుస్తున్నాయని అన్నారు. హరీశ్ రావు బీజేపీతో టచ్‌లో ఉన్నారని వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, అయన మాతో టచ్‌లో లేరని స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు

ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క సమావేశం

హైదరాబాద్,మే26(సాక్ష్యం): ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు– ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు–గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు.
పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# ఒంటరి మహిళ దారుణ హత్య

సంగారెడ్డి,మే26(సాక్ష్యం): సంగారెడ్డిలో దారుణ సంఘటన చోటు–చేసుకుంది. ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేశారు. జిల్లాలోని న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్‌లో నివసిస్తున్న రాణె(48) అనే ఒంటరి మహిళపై కొందరు దుండగులు దాడి చేశారు. ఆమెను సీసాతో పొడిచి చంపారు. అనంతరం ఆమె మీదున్న బంగారం, ఇంట్లోని నగదును తీసుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు– తెలిపారు.

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం: మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉ



ద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలి

– పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి




**కోదాడ మే 26 (సాక్ష్యం)** తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తాజా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత కోదాడకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ప్రభుత్వ బడిలో చదవాలన్నారు. వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి , బుర్ర పుల్లారెడ్డి, కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బుర్ర సుధారాణి , వి వెంకటరమణ, పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఎన్ నాగేశ్వరరావు, పాండురంగ చారి, జిల్లా టీఎస్ యుటిఎఫ్ డివిజన్ బాధ్యులు ఆంజనేయులు బాబు వెంకటేశ్వర్ రెడ్డి బచ్చయ్య మోతిలాల్ ఖాజామీయా మైసయ్య సైదిరెడ్డి ,నాగజ్యోతి పాల్గొన్నారు.

## కాపుగల్లు గ్రామంలో పక్కాగా ఇళ్ల స్థలాలు అప్పగించాలి

– ఆర్డిఓ ఎమ్మార్వోలకు వినతి



**కోదాడ మే 26 (సాక్ష్యం)** కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో పేద ప్రజలకు పక్కాగా ఇళ్ల స్థలాలు అప్పగించాలి అని నాయకులు వెలది పద్మావతి, బోస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ లకు వినతిపత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం గతంలో కాపుగల్లు గ్రామస్తులు కి పట్టాలు కూడా ఇచ్చిందని దానిలో చాలామంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వారికి పక్కాగా ఇళ్ల స్థలాలు కేటాయించి. మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు. గుడిస వాసుల కోసం అనేక పోరాటాలు చేశామని తెలిపారు. తమ వైపు పెట్టిన కేసులకు హైకోర్టులో కూడా గెలిచామని తెలిపారు. అధికారులు ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు పక్కాగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనవాదంతో వస్తున్న దొరసాని పార్టీని అంతం చేయాలి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** బహుజనవాదం తో దొరసాని పార్టీ కి అధి లోనే అంతం చేయాలి లంబాడ హక్కుల పోరాట సమితి నంగరాభేరి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ సునీల్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ఎల్ హెచ్ పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ నాయక్ మాట్లాడుతూ దొరసాని దోచుకొన్నది చాలా దన్నట్లుగా ఇంకా దోచుకొని తెలంగాణ ను ఆగం చేద్దామని బహుజన వాదం తో ప్రజల ముందుకు రాబోతుందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ లో దోచుకున్నది అంతా బయటికి తీసి మన ఎస్ సీ ఎస్ టీ బీసీ మైనార్టీల జీవిత లతో అడుకోవడనికి రాబోతుందన్నారు. దీన్ని ముందుగానే పసి గట్టాలని, రాబోయే రోజుల్లో ఆ పార్టీ కి బహుజనులు మద్దత్తు ఉండబోదని తెలిపారు. దొరలు తెలంగాణ వాదం తో వచ్చి తెలంగాణ ప్రజలను ముంచేశారని విమర్శించారు. ఈకార్యక్రమంలో సుధాకర్, శ్రీను, రమేష్, బాలు, తిరుపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పదిమందికి రెండు రోజుల జైలు శిక్ష



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :** ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణంలో ఆదివారం సాయంత్రం చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో పదిమందికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పట్టుబడిన వారికి మొదట పోలీస్ స్టేషన్లో కౌన్సిల్ నిర్వహించి, సోమవారం కోర్టులో హాజరు పరచగా 1) షేక్ గఫర్ 2) మాదాసు ప్రచుత్3) రాజా గౌడ్4) గౌడ ప్రశాంత్5) మిథున్ జవాన్6) రవి గౌడ్7) వనం సాయిలు8) గుజ్జేటి శ్రీనివాస్9) దూద్వాటి గౌతం10) ప్రశాంత్ మోరే లా కు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష ను ఆర్మూర్ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ గట్టు గంగాధర్ శిక్ష విధించినారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న

## కంగ్టి వెటర్నరీ డాక్టర్ ముస్తాక్ పై చర్యలు తీసుకోవాలి

– కంగ్టి మండల కేంద్రంలోని
పశు వైద్యశాలకు రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి
– కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దాస్



**నారాయణఖేడ్ మే 26(సాక్ష్యం న్యూస్)** లిజిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి జాయింట్ డైరెక్టర్ (జేడీ, ఎఫ్ ఏ సి) శ్రీనివాస్ శెట్టి కీ వినతి ఇవ్వడం జరిగింది. కంగ్టి పశు వైద్యశాలకు సంబంధించిన వివిధ సమస్యల పైన జేడీ సార్ దృష్టికి తీసుకెళ్తే.. వివరణ తెప్పించుకొని సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలే పిల్లల భవితకు పునాది

మండల విద్యాధికారి జి సురేష్



**మల్దకల్ మే 26 (సాక్ష్యం)** 2025–26 బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు మండల విద్యాధికారి జి.సురేష్ ఆధ్వర్యంలో నేడు అంగన్వాడీ టీచర్లు మరియు మదర్స్ కమిటీ లకు సమావేశం నిర్వహించడమైనది.ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవితకు పునాది వేస్తాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకుంటారని,విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లలో చదివే 5సంవత్సరాల పైబడి వయస్సు గల ప్రతి విద్యార్థిని సమీపంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల యందు చేర్పించి వివరాలను సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవితకు పునాది వేస్తాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకుంటారని,విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లలో చదివే 5సంవత్సరాల పైబడి వయస్సు గల ప్రతి విద్యార్థిని సమీపంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల యందు చేర్పించి వివరాలను సమర్పించాలని సూచించారు.అలాగే ప్రాథమిక పాఠశాలల్లో 5వ,తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థిని సమీపంలో గల ఉన్నత పాఠశాలల యందు చేర్పించి వివరాలను సమర్పించాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను కోరడమైనది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిడిపిఓ బి.హేమలత, సూపర్వైజర్ నాగరాణి,ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, బజారన్న, మునెప్ప,లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, సి.ఆర్.పి.లు పరమన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి

## రాధాకిషన్ ప్రాణప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్, టిఆర్ఎస్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ , వామన్ శర్మ , ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి లు కలిసి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ను శ్రీ గురు పీఠం తరఫున నిర్మించిన జగద్గురు శ్రీ దత్తాత్రేయ మహా స్వామి దేవాలయం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ 3 4 5 తేదీల్లో జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించడం అయినది. ప్రాణిప్రతిష్ట పూజా కార్యక్రమానికి తప్పకుండా వస్తామని చెప్పారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారంగా పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు





**గద్వాల మే 26 (సాక్ష్యం)**శాంతి భద్రతల సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ లకు వచ్చే పిర్యాదు దారులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన16 అర్జీలను జిల్లా ఎస్పీ డి.ఎస్పీ,సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించిన అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆయా పిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని,వచ్చిన పిర్యాదుల పై ఎలాంటి అలసత్వం చూపకుండా చర్యలు తీసుకుని,ఆయా పిర్యాదుల పై చేపట్టినా పురోగతిని పిర్యాదు దారులకు తెలియజేయాలని అన్నారు.సోమవారం వచ్చిన పిర్యాదులలో గొడవలకు సంబంధించి–06 ఫిర్యాదులు,భూ వివాదాలకు సంబంధించి–05 ఫిర్యాదులు, కుటుంబ తగాదాలకు సంబంధించి–01ఫిర్యాదు, గ్రామంలోని పందుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని–01 పిర్యాదు, ఇతర అంశాలకు సంబంధించి–03 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

– పోలీస్ సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలన్నదే మా కృషి
– జిల్లా ఎస్పీ దరావత్ జానకీ



**మహబూబ్ నగర్ మే 26 (సాక్ష్యం)**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని, పోలీస్ సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండేవిదంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ దరావత్ జానకీ అన్నారు. ప్రతి సోమవారం జిల్లాలో పోలీసులు నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది ప్రజలతో నేరుగా భేటీ అయ్యారు. వారు తీసుకువచ్చిన సమస్యలు, ఫిర్యాదులు తన సమక్షంలో పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని మర్యాదగా ఆదరిస్తూ వారి వినతులను పూర్తిగా విన్న తర్వాత అవసరమైతే వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యల విషయంలో సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని వ్యవహరించాలన్నారు. ఎస్పీ ఆఫీస్‌కు, పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రత్యక్షంగా తమ సమస్యలు వివరించాలని, పోలీస్ శాఖ ప్రజలతో నేరుగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు.

## ప్రతి ఎకరాకు సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

– గుద్దేమ్ దొడ్డి రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



**(గద్వాల డివిజన్) మే 26 (సాక్ష్యం)**గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోనీ గుడ్డెందొడ్డి గ్రామ సమీపంలోని నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పేస్–1 నుండి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం పంప్ ను స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని విడుదల చేశారు .అనంతరం గంగమ్మ పూజలో పాల్గొని రిజర్వాయర్ నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల ద్వారా చెరువులు, కుంటలకు నీరు నింపి రైతులకువ్యవసాయానికిఉపయోగించడానికి సాగునీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.అంతేగాకుండాఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు రావడంతో కృష్ణా నదిలో నీటి సామర్థ్యం పెరగడంతో గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం రైతులకు రెండు పంటలకు నీళ్లను అందించడం జరుగుతుందని అధికారుల సహకారంతో రైతులు రెండు పంటలు కూడా పండించుకోవచునని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పటివరకు 80% వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిన ఇంకా మిగిలిన వరి ధాన్యంలో 20% వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ర్యాలంపాడు రిజర్వాయర్ నందు నాలుగు టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు ప్రస్తుతం రెండు టీఎంసీల నీళ్లు నిలువ ఉండడం జరుగుతుందన్నారు. రెండు టీఎంసీ లలో కొంత ఇబ్బందికర పరిస్థితి ఉన్నదని వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి నీటిపారుదల శాఖ మంత్రివర్యులు దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే రిజర్వాయర్ పనులను పూర్తి చేసి వచ్చే సంవత్సరానికి ర్యాలంపాడు రిజర్వాయర్ లో నాలుగు టిఎంసిల నీళ్లు నిలువ ఉంచి రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు సమన్వయంతో నీటిని వినియోగించుకోవాలి వృధా చేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి డి.ఆర్ విజయ్ విజయ్ రెడ్డి మహబూబ్ నవీన్ రెడ్డి,డి.వై రామన్న రాఘవేంద్ర రెడ్డి హనుమంతు రెడ్డి శ్రీరాములు రంగస్వామి గోవిందు అంజి సాగర్ రవి సాగర్ నీటిపారుదల శాఖ జిల్లా అధికారులు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వంటనూనెల పంట సాగును మరింత ప్రోత్సహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 26 (సాక్ష్యం)** వనపర్తి జిల్లాలో వంటనూనెల పంట సాగును మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ 2024–25 నుండి 2030–2031 సమన్వయ సమాసం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ తినదగిన నూనెలపై జాతీయ మిషన్ ద్వారా వేరు సెనగ (పల్లి) సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు 8000 – 12000 రూపాయల వరకు సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందని, దీనిని జిల్లాలోని అత్యధిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం జిల్లాలో ఎఫ్ .పి. ఒ (రైతు ఉత్పత్తి సంస్థల) సహకారంతో వ్యాల్యూ చైన్ క్లస్టర్, బ్లాక్ లెవెల్ డెమోన్స్ట్రేషన్ లను ఏర్పాటు చేసి లక్ష్యం మేరకు రైతులు వేరు సెనగ సాగు చేసే విధంగా ప్రణాళికలు చేయాలని వ్యవసాయ అధికారులను సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు కొత్తగా విశిష్ట 1964 రకం వేరుసెనగ విత్తనాలను అందుబాటులోకి తెచ్చిందని, ఇది రైతులకు అధిక దిగుబడితో పాటు, లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు విశిష్ట విత్తనాలను సాగు చేసిన రైతుల పంట పొలాలకు రైతులను తీసుకెళ్లి చూపించాలని వ్యవసాయ అధికారులను సూచించారు. రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వేరుశనగ పంట సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో పెబ్బేర్, పెద్దమందడి, పానగల్ రైతు ఉత్పత్తి కమిటీలను ఎంపిక చేసి ఈ ప్రాంతంలో అత్యధికంగా రైతులను వేరు సెనగ పంట సాగు చేసే విధంగా ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ ఏ డి ఏ చంద్రశేఖర్ మున్నా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి ఎల్ డి ఎం. రైతు ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు (ఎఫ్.పి. ఒ), మండల వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ లేఖ

– సిపిఐ (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ చిరకాలం జీవించండి!

– గుండెకోట్ అమర అమరవీరులకు విప్లవ వందనం! – మే 21, మాడ్ గుండెకోట్ ఊచకోతను ఖండించండి!

**హైదరాబాద్‌మే 26 (సాక్ష్యం)** మా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మా ప్రియమైన సహచరుడు, భారత విప్లవ ఉద్యమ గొప్ప నాయకుడు, మా పార్టీ ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్), కామ్రేడ్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ బిఆర్ దాదా, నారాయణపూర్ జిల్లా, మాడ్ ప్రాంతంలోని గుండెకోట్ అడవిలో 2026 మే 21న నిర్వహించిన మారణహోమంలో తన ప్రాణాలను త్యాగం చేసిన వ్యక్తికి శిరస్సు వంచి వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తోంది. ఈ మారణకాండలో అమరులైన సహచరులందరికి మన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ నివాళులర్పించింది, ఇందులో సిసి స్టాఫ్ స్టేట్ కమిటీ స్థాయి కామ్రేడ్ నాగేశ్వర్ రావు అలియాస్ మధు అలియాస్ జంగ్ నవీన్, సిసి సిబ్బంది సహచరులు సంగీత, భూమిక, వివేక్, సిపివైపిసి సభ్యుడు స.మహేష్, సిపివైపిసి సభ్యుడు స.పి.వై.పి.సి.పి. గుడ్డు, రమే, లాల్సు, సూర్య, మాసే, కమల, నగేష్, రాగో, రాజేష్, రవి, సునీల్, సరిత, రేష్మ, రాజు, జమున, గీత, హంగీ, సంకి, బద్రు, నీలేష్, సంజు, ఈ కామ్రేడ్‌ల నెరవేరని కోరికలను తీర్చడానికి ప్రతిజ్ఞ తీసుకుంటారు. ఈ అమరవీరుల కుటుంబాలకు మరియు స్నేహితులకు మా %ాణజ% తన ప్రగాఢ సంతాపాన్ని మరియు దుఃఖాన్ని తెలియజేస్తోంది. ఈ అమరవీరుల జ్ఞాపకార్థం షహీద్ స్మృతి సభలను నిర్వహించాలని మరియు వారి అత్యున్నత ఉద్దేశాలను నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో పోరాట మార్గంలో ముందుకు సాగాలని మా పార్టీ దేశంలోని అన్ని పౌరులకు, పార్టీకి, పిఎల్‌జిఎ శ్రేణులకు, ప్రపంచ శ్రామిక ప్రజలకు మరియు విప్లవాత్మక సంస్థలకు పిలుపునిస్తోంది. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ ప్రభుత్వం కుట్రతో జరిగిన ఈ క్రూరమైన మారణహోమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బిఆర్ దాదా మాడ్‌లో ఉన్నారని పోలీసు నిఘా అధికారులకు ఇప్పటికే తెలుసు. ఈ 6 నెలల్లో, మాడ్ ప్రాంతంలోని వివిధ యూనిట్ల నుండి కొంతమంది బలహీనంగా మారి పోలీసు అధికారుల ముందు లొంగిపోయి దేశద్రోహులుగా మారారు. ఈ వ్యక్తుల ద్వారా మా రహస్య వార్తలు వారికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నాయి. కామ్రేడ్ బిఆర్ దాదాను లక్ష్యంగా చేసుకుని జనవరి మరియు మార్చి నెలల్లో రెండు పెద్ద వార్తల ఆధారిత ప్రచారాలు జరిగాయి కానీ అవి విజయవంతం కాలేదు. ఈ ఆపరేషన్ల తర్వాత, గత ఒకటిన్నర నెలలో, ఆ యూనిట్‌లోని 6 మంది శత్రువులకు లొంగిపోయారు. దాదా భద్రతలో ప్రధాన పాత్ర పోషిస్తున్న %భ్జూజ% సభ్యులు కూడా వారిలో ఉన్నారు. మాడ్ ఉద్యమానికి నాయకత్వం వహించిన యూనిఫైడ్ కమాండ్ సభ్యుడు కూడా అదే సమయంలో దేశద్రోహిగా మారాడు. దీని వల్ల వారి పని సులభతరం


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दंडकारण्य स्पेशल जोनल कमेटी
प्रेस वक्तव्य

25 मई, 2025

भाकपा (माओवाद) के महा सचिव कामरेड नंबाला केशवराव उर्फ बसवराजु अमर रहे!
गुंडेकोट अमर शहीदों को क्रांतिकारी जोहार!
21 मई, माड के गुंडेकोट हत्याकांड का निंदा करें!!

అయింది. రేకీతో సహా ఈ దేశద్రోహులందరూ కూడా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఈ వ్యక్తుల కారణంగానే మనం ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ప్రజలను వారి నీరు, అడవులు మరియు భూమి నుండి తరిమికొట్టి, ఆస్తులను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ప్రచారం ఈ దేశద్రోహుల కారణంగానే విజయవంతమైంది.ఈ ప్రణాళిక ప్రకారం, మే 17 నుండి, నారాయణపూర్ మరియు కొండగావ్ నుండి %ఉ=+% సిబ్బందిని ఓర్చా వైపు నుండి మోహరించడం ప్రారంభించారు. 18వ తేదీన, దంతెవాడ, బీజాపూర్ మరియు బస్తర్ ఫైటర్స్ నుండి %ఉ=+% సిబ్బంది లోపలికి వెళ్లారు. 19వ తేదీ ఉదయం 9 గంటలకు వారు మా యూనిట్ దగ్గరకు చేరుకున్నారు. ఆపరేషన్ కు ఒక రోజు ముందు, 17వ తేదీన, ఆ యూనిట్ లోని ఒక %భ్రాజ% సభ్యుడు తన భార్యతో పారిపోయాడు. ఈ వ్యక్తులు సమాచారం పొందడానికి ఎక్కడికి వెళ్లారు? ఈ వ్యక్తులు పారిపోయిన తర్వాత, శిబిరాన్ని అక్కడి నుండి తరలించారు. 19వ తేదీ ఉదయం, పోలీసు బలగాలు సమీపంలోని గ్రామానికి చేరుకున్నాయని సమాచారం అందిన తర్వాత, వారు అక్కడి నుండి బయలుదేరుతున్నారుబీ మార్గమధ్యలో, పోలీసు సిబ్బందితో మొదటి ఎన్‌కౌంటర్ ఉదయం 10 గంటలకు జరిగింది. ఆ తర్వాత రోజంతా ఐదు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్లలో ఎవరికీ హాని జరగలేదు. చుట్టుముట్టబడిన ప్రాంతం నుండి బయటపడటానికి వారు 20వ తేదీన రోజంతా ప్రయత్నించారు కానీ విఫలమయ్యారు. రాత్రిపూట 20 వేల మంది పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. 21 ఉదయం ఫైనల్ 1 ఆపరేషన్ నిర్వహించింది. ఒకవైపు అత్యాధునిక ఆయుధాలతో అమర్చిన వేలాది మంది గూండాలు ఉన్నారు, ఆపరేషన్ సమయంలో వారికి ఆహారం మరియు నీరు కోసం ఏర్పాట్లు హెలికాప్టర్ల ద్వారా చేయబడతాయి. మరోవైపు, దేశంలోని సామాజిక-ఆర్థిక సమస్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులు కేవలం 35 మంది మాత్రమే ఉన్నారు. ఈ ప్రజలు గత 60 గంటలుగా తినడానికి లేదా త్రాగడానికి ఏమీ దొరకలేదు మరియు ఆకలితో ఉన్నారు.... ఈ రెండు వైపుల మధ్య యుద్ధం ప్రారంభమైంది. మా సహచరులు బిఆర్ దాదాను తమ మధ్య సురక్షితమైన స్థలంలో ఉంచడం ద్వారా ప్రతిఘటించారు. %ఉ=+% కి చెందిన కోట్లూ రామ్ మొదటి రౌండ్ లోనే చనిపోయాడు. దీని తరువాత, కొంతకాలం వరకు, నేను ముందుకు రావడానికి ధైర్యం చేయలేదు. తరువాత వారు మళ్ళీ కాల్పులు ప్రారంభించారు. ప్రతిఘటనను చురుకుగా నడిపిస్తూ అమరవీరుడైన మొదటి వ్యక్తి కమాండర్ చందన్. అయినప్పటికీ, అందరూ చివరి వరకు ధైర్యంగా ప్రతిఘటించారు, చాలా మంది సైనికులను గాయపరిచారు. ఒక బృందం ముందుకు సాగి చుట్టుముట్టిన ప్రాంతాన్ని ఛేదించగలిగింది కానీ మిగిలిన వారు భారీ షెల్లింగ్ కారణంగా ఆ మార్గం గుండా తప్పించుకోలేకపోయారు. ముట్టడిని ఛేదించి, ఆ జట్టు ప్రధాన జట్టు నుండి విడిపోయింది. నాయకత్వాన్ని కాపాడే బాధ్యతను అందరూ చాలా చక్కగా నిర్వర్తిస్తూ, చివరి వరకు దాదాకు చిన్న గీత కూడా తగలనివ్వలేదు. అందరూ అమరులైన తర్వాత, కామ్రేడ్ బిఆర్ దాదాను సజీవంగా పట్టుకుని చంపారు. ఆ బృందంలో మా సహచరులు 35 మంది ఉన్నారు, వారిలో 28 మంది సహచరులు అమరవీరులయ్యారు. ఈ ఎన్‌కౌంటర్ నుండి 7 మంది సురక్షితంగా బయటపడ్డారు. అమరవీరుల జాబితా భిన్నంగా ఉంటుంది. కామ్రేడ్ నీలేష్ మృతదేహాన్ని మన %భూ+భూ% కనుగొంది. పోలీసు దళం ఘమాండి నుండి తిరిగి వస్తుండగా, కొన్ని సంవత్సరాల క్రితం అదే ప్రాంతంలో %భూభూ% కమాండర్‌గా పనిచేసిన రమేష్ హేమ్లా అనే మరో జవాన్ ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన %×జుణ% పేలుడులో మరణించాడు. అందరూ శ్రద్ధ వహించాల్సిన ప్రధాన విషయం ఏమిటంటే, ఈ జోన్ అంతటా, మన వైపు నుండి ఏకపక్ష కాల్పుల విరమణ ప్రకటించబడింది. కామ్రేడ్ బిఆర్ దాదా సూచన మేరకు ప్రభుత్వ సాయుధ దళాల చర్యలను ఆపివేసి శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. 40 రోజుల్లో అలాంటి ఒక్క చర్య కూడా తీసుకోలేదు. ఈ సమయంలో, ఒక కుట్ర కింద, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇంత పెద్ద దాడిని నిర్వహించాయి. దీని గురించి ఒక్క మీడియా వ్యక్తి కూడా ఎటువంటి ప్రశ్నను లేవనెత్తడం లేదు, ఇది ఆందోళన కలిగించే విషయం. ప్రధాన నాయకత్వం భద్రత విషయంలో పార్టీ ఏం చేసింది... అనే ప్రశ్నలు అందరి మనసులో తలెత్తడం సాధారణ విషయమే. నేను ఒక విషయానికి సమాధానం చెప్పాల్సి వస్తే అవును... మనం విఫలమయ్యాము. జనవరి నెల వరకు ఈ యూనిట్ సంఖ్య 60 కంటే ఎక్కువగానే ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో సులభంగా కదలడానికి వీలుగా సంఖ్యను తగ్గించారు. ఈలోగా ఆ కంపెనీలోని కొంతమంది సీనియర్ వ్యక్తులు బలహీనంగా మారి లొంగిపోయారు. సంఘటన జరిగినప్పుడు ఆ సంఖ్య 35. ఏప్రిల్ మరియు మే నెలల్లో పెద్ద ప్రచారాలు జరుగుతాయని మేము ఇప్పటికే ఎదురుచూస్తున్నాము. కానీ కామ్రేడ్ బసవరాజ్ సురక్షితమైన ప్రదేశానికి వెళ్లడానికి సిద్ధంగా లేదు. మేము అతని భద్రత గురించి అడిగినప్పుడు, అతను సమాధానం... మీరు నా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను ఈ బాధ్యతను గరిష్టంగా రెండు లేదా మూడు సంవత్సరాలు నిర్వహించగలను. యువ నాయకత్వం యొక్క భద్రతపై మీరు శ్రద్ధ వహించాలి, బలిదానాలు ఉద్యమాన్ని బలహీనపరచవు, బలిదానాలు వ్యర్థం కాదు, చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదు, చరిత్రలో బలిదానాలు విప్లవాత్మక ఉద్యమానికి బలాన్ని ఇచ్చాయి. ఈ అమరవీరుల ప్రేరణతో, విప్లవ ఉద్యమం అనేక రెట్లు ఎక్కువ శక్తితో ఉద్భవిస్తుందని నేను ఇప్పటికీ నమ్ముతున్నాను. ఈ ఫాసిస్ట్ ప్రభుత్వం యొక్క దుష్ట ప్రణాళికలు నిజం కావు. "మా సహచరులు చాలా మంది అతనిని ఒప్పించడానికి ప్రయత్నించినప్పటికీ, దాదా వినలేదు. ప్రతికూల పరిస్థితుల్లో కార్యకర్తలతో కలిసి ఉండి, దగ్గరి మార్గదర్శకత్వం అందించాలని ఆయన నిర్ణయించుకున్నారు. మన ఉద్యమం మరియు నాయకత్వం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు మరియు మీడియా వ్యక్తులను నేను ప్రశ్నిస్తున్నాను... నాయకత్వం తమ బాధ్యతలను వదిలి పారిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్న వారందరూ సిగ్గుపడాలి. నిజమైన విప్లవకారులు ఎప్పటికీ భయపడరు, మేము దేశ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నాము. ప్రభుత్వం మరియు ప్రతి-విప్లవకారులు ఈ విజయాన్ని జరుపుకుంటున్నారు, దీనిని ఒక పెద్ద విజయంగా అభివర్ణిస్తున్నారు. ఇది వారికి ఒక పెద్ద విజయమని మేము నమ్ముతున్నాము, కార్పొరేట్ హిందూ దేశాన్ని నిర్మించాలనే వారి ప్రణాళికను అమలు చేసే దిశలో ఇది ఖచ్చితంగా ఒక విజయం. నవ భారతదేశం, అభివృద్ధి చెందిన భారతదేశం పేరుతో దేశాన్ని కార్పొరేట్ హిందూ దేశంగా మార్చాలనే ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రణాళికతో విభేదించే కోట్లాది మంది దేశంలోని ప్రజలు ఈ నష్టం గురించి ఆందోళన చెందుతున్నారు. ఇది భారత విప్లవ ఉద్యమానికి భారీ నష్టం. మే 21 చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుంది. బలమైన శత్రువును ఎదుర్కొన్నప్పుడు విప్లవ ఉద్యమాలు అలాంటి నష్టాలను చవిచూసే అవకాశం ఉంది. ఈ ఉద్యమం కామ్రేడ్ బసవరాజు యొక్క బలమైన భావజాలం మరియు దీర్ఘకాల సహకారంపై నిర్మించబడింది, ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే బలమైన కార్యకర్తలు అభివృద్ధి చెందారు మరియు అనుభవజ్ఞులైన కామ్రేడ్లతో కూడిన కేంద్ర కమిటీ ఉంది. వీటి ఆధారంగా, ఈ ప్రతికూల పరిస్థితి నుండి విప్లవాత్మక ఉద్యమాలు ఉద్భవిస్తాయి. ప్రభుత్వం తన పూర్తి అధికారాన్ని ఉపయోగిస్తోంది, ఇది మాత్రమే కాదు, సామ్రాజ్యవాదుల నుండి కూడా సహాయం పొందుతోంది. జాతీయ మరియు అంతర్జాతీయ చట్టాలు మరియు నియమాలను ఉల్లంఘిస్తూ, దేశంలో సైన్యాన్ని ఉపయోగిస్తున్నారుబీ పెద్ద ఫిరంగిదళాలు మరియు ట్యాంకులను ఉపయోగిస్తున్నారు. సాయుధ విప్లవకారులను భౌతికంగా నిర్మూలించడంలో ఇది కొంతవరకు విజయవంతం కావచ్చు, కానీ విప్లవాత్మక ఆలోచనలను తొలగించడం సాధ్యం కాదు.కగార్ పేరుతో జరుగుతున్న ఈ ఊచకోత వెనుక ప్రభుత్వం యొక్క నిజమైన ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలని మేము దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. మన దేశాన్ని, దాని ఆస్తులను మరియు పర్యావరణాన్ని కాపాడటానికి తమ ప్రాణాలను త్యాగం చేసే నిజమైన దేశభక్తుల ఆలోచనలు మరియు రాజకీయాలకు మనం మద్దతు ఇద్దాం. ఆ అమరవీరులకు వందనం. దేశాన్ని, దాని ఆస్తులను అమ్మేస్తున్న వారికి వ్యతిరేకంగా మనం సంఘటితమవుదాం. ఈ ప్రభుత్వాన్ని అడగండి... భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఆర్మీ అధికారులు మరియు ఉగ్రవాదులు కలిసి ఉన్నట్లు ఆధారాలను ప్రదర్శిస్తోంది... ఇది నిజమని మనం నమ్మితే... పాకిస్తాన్ %ణ+మీ% ఆదేశాల మేరకు కాల్పుల విరమణ వెంటనే ఎలా అమల్లోకి వచ్చింది? మన దేశంలోని ప్రజాస్వామ్య మరియు విప్లవాత్మక ప్రజలు శాంతియుత చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడానికి కాల్పుల విరమణ కోసం చేసిన విజ్ఞప్తులను వినరు కానీ ప్రభుత్వం వందలాది గిరిజన ప్రజలను మరియు విప్లవకారులను హత్య చేయడానికి ప్రణాళికను అమలు చేస్తోంది. ఇలా ఎందుకు జరుగుతోంది? పాకిస్తాన్ తో కాల్పుల విరమణ అంశంపై మోదీ నోరు మూయించిన శక్తి ఏది? అయితే దేశంలో దేని విజయం కోసం తిరంగ యాత్ర నిర్వహిస్తారు? ప్రజలను తప్పుదారి పట్టించడానికి కాదా? ఇలా చెప్పడం అంటే మనం పాకిస్తాన్ తో యుద్ధం కోరుకుంటున్నామని కాదు. దేశంలో అధికారంలో ఉన్న వ్యక్తులు, పెద్ద కార్పొరేట్లు మరియు సామ్రాజ్యవాదుల మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోండి. అవసరమైనప్పుడల్లా, మేము ఈ ప్రజల కోసం అటువంటి వాతావరణాన్ని సృష్టిస్తూనే ఉంటాము.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

– ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్


– రూ 28,140/– నగదు, ఐదు మొబైల్ ఫోన్స్ స్వాధీనం

– ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**ఆదిలాబాద్ బ్యూరో మే 26 (సాక్ష్యం)** జిల్లాలో అసాంఘిక కార్యకలా పాలను పూర్తిగా రూపుమాపాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం రూరల్ సీఐ సిసిఎ స్ బృందం కలిసి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్లూరి గ్రామం శివారులో పేకా ట ఆడుతున్నారనే విశ్వస నీ య సమాచారం మేరకు దాడి చేశారు. సంఘటన స్థలంలో ఏడుగురు పేకాట రాయుళ్ల ప ట్టుబడ్డారని, వారి వద్ద నుండి ఐదు మొబైల్ ఫోన్స్ రూ 28,1 40/– నగదును స్వాధీనం చేసు కుని ఆదిలాబాద్ రూరల్ పోలీ స్ స్టేషన్ లో కేసు నమోదు చే యడం జరిగిందని, రూరల్ సీఐ కే ఫణిధర్ తెలిపారు. ప ట్టుబడ్డ నిందితులు ఉ. నాగేశ్, జె. శ్రీను, ఎన్. రాకేష్, జె.ర వితేజ, ఎస్.కే. రిజ్వాన్, ఎస్. ప్ర శాంత్, టి. రవీందర్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తర లించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఆపరేషన్ లో రూరల్ పోలీస్ సిబ్బంది, సిసిఎస్ సి బ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క సమస్యను కచ్చితంగా పరిష్కరించాలి



**ఆదిలాబాద్ బ్యూరో మే 26 (సాక్ష్యం)** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలు, పోలీస్ స్టేషన్ కు కేటాయించిన ప్రతి ఒక్క ఫిర్యా దును కచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ ప్రజా ఫిర్యాదుల రోజును ని ర్వహించిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎ స్పీకి వివరించారు, సమస్యల ను విన్న జిల్లా ఎస్పీ త్వరిత గ తిన పూర్తి చేసి పరి ష్కరించా లని ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశించారు. సోమవారం పో లీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా నలుమూలల నుండి దాదాపు 40 మంది ఫిర్యాదు దా రులు వివిధ కారణాలతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందించారు. అందించిన ఫిర్యాదు లలో ముఖ్యంగా పట్టణంలో వివిధ రకాల మోసాలు జరిగిన వాటిపై ఫిర్యాదులను అందిం చారు. మోసం జరిగిన వెంటనే సరైన దర్యాప్తును పూర్తి చేసి సంబంధిత వారిపై కేసులను నమోదు చేయాలని సూచిం చారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే జిల్లా పో లీసుల కీర్తి ప్రతిష్టలు శిఖర స్థా యికి చేరుతాయని ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరిం త పెంపొందించ బడుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల కూడా సమాన రీతిలో వ్యవహ రిస్తూ బాధ్యతాయుతంగా ప్రవ ర్తిస్తూ సరైన సమయంలో న్యా యం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31 న హలో మాదిగ ఛలో వరంగల్

– పద్మశ్రీ అవార్డు తీసుకొని
ఢిల్లీ నుండి వరంగల్ కు వస్తున్న మంద కృష్ణ మాదిగ

– ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి

– ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ



**ఆదిలాబాద్ బ్యూరో మే 26 (సాక్ష్యం)** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారా న్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31 న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి వస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ జా తీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఈ నెల 31 న హలో మాదిగ, చలో వరంగల్ కార్య క్రమం నిర్వహిస్తున్నామని, జి ల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీ ఎస్, అనుబంధ సంఘాల శ్రే ణులు పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎ మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఎమ్మార్పీఎస్ కార్యాల యంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ఇ న్చార్జి మడిపల్లి మనోజ్ మాది గ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ముఖ్యఅతిథిగా ఆరె ల్లి మల్లేష్ మాదిగ హాజరై మా ట్లాడారు. అదే రోజున వరంగ ల్ లో ఎమ్మార్పీఎస్, అనుబం ధ సంఘాల జాతీయ కార్యవ ర్గ సదస్సు జరుగుతుందని తె లిపారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఎమ్మార్పీఎస్ కార్యాల యంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ఇ న్చార్జి మడిపల్లి మనోజ్ మాది గ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ముఖ్యఅతిథిగా ఆరె ల్లి మల్లేష్ మాదిగ హాజరై మా ట్లాడారు. అదే రోజున వరంగ ల్ లో ఎమ్మార్పీఎస్, అనుబం ధ సంఘాల జాతీయ కార్యవ ర్గ సదస్సు జరుగుతుందని తె లిపారు. ఈ సమావేశం లో ఎ మ్మార్పీఎస్ మొదటి తరం సీని యర్ నాయకులు, అడ్వకేట్ సందూరి వినయ్ సాగర్,ఇండ్ల ఎల్లన్న మాదిగ, ఆర్టీసీ రిటైర్డ్ సీనియర్ నాయకులు ఆరేపల్లి గణేష్ మాదిగ, ఎం ఈ ఎఫ్ నా యకులు గుర్రాల ఆశన్న మాది గ, కొల్లూరి కృష్ణ మాదిగ, పసు ల వేణు మాదిగ, కడదూరపు భూమన్న మాదిగ, అడ్డికి సునీ ల్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నా యకులు చిప్పకుర్తి అఖిల్, పు ల్లూరి ప్రణయ్ తదితరులు పా ల్గొన్నారు.

## త్వరితగతిన గిరిజనుల సమస్యలు పరిష్కారం

– ఉట్నూర్‌లో ప్రజావాణికి 119 దరఖాస్తులు

– ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త



**ఆదిలాబాద్ బ్యూరో మే 26 (సాక్ష్యం)** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజె క్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధి కారులను ఆదేశించారు. సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ కా ర్యాలయ ఛాంబర్ లో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజ ల సమస్యల అర్జీలను స్వీక రించారు. ఉట్నూర్ మండలం శాంపూర్ గ్రామానికి చెందిన గి త్తే మనోహర్ తమ గ్రామానికి బోర్వెల్ సౌకర్యం కల్పించాలని తలమడుగు మండలం రేకుల గూడ గ్రామానికి చెందిన గ్రామ స్తులు తమ గ్రామానికి రోడ్డు రోడ్డు, ఇళ్లు సౌకర్యం కల్పించాలని, ఆదిలాబాద్ మండలం అంకోలి గ్రామానికి చెందిన రా జ్ కుమార్ తనకు ఏదైనా ఉ ద్యోగం ఇప్పించాలని, కడెం మండలం ఉడుంపూర్ గ్రామానికి చెందిన ఆత్రం మాణిక్ రా వ్ విద్యుత్ కనెక్షన్ ఇపించా లని కోరారు. పింఛన్, ఇందిర మ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వ యం ఉపాధి పథకాల మంజూ రు, వ్యవసాయ, రెవెన్యూ శా ఖలకు సంబంధించిన సమ స్యలు పరిష్కరించాలని ప్రజ లు దరఖాస్తులు సమర్పించా రు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పివో సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించారు. ఈ ప్రజా వాణిలో ( 119 )దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఓ వసంత్ రావు ఏపిఓ (పీవీటీజీ) మెస్రం మనోహర్ , ఏఓ దామోదర స్వామి మనోహర్ , మేనేజర్ శ్యామల డిపిఓ ప్రవీణ్ జేడీఎం నాగభూషణం , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.





# కడప మహానాడుకు సర్వం సిద్ధం

**జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం**

**తొలిరోజు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం**

కడప,మే26(సాక్ష్యం): రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళి లో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియ జేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు– పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. అనంతరం ఆరు సూత్రాల్లో మూడోదైన 'తెలుగుజాతి– విశ్వఖ్యాతి', నాలుగోదైన 'స్త్రీ శక్తి', ఐదో అంశం 'సామాజిక న్యాయం – పేదల ప్రగతి', చివరిదైన 'అన్నదాతకు




అండ'గాపై చర్చించి, తీర్మానాలు చేస్తారు. సాయంత్రం 5.30కు పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం, అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. మూడో రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 5 లక్షలమందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు. ఇదిలావుంటే ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో మహానాడు పనులకు అంతరాయం ఏర్పడింది.

ప్రాంగణమంతా బురదమయంగా మారింది. వేదిక వద్దకు నీరు వచ్చింది. వర్షం ఆగిపోయిన వెంటనే పనులు చేపట్టాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. మహానాడు వేదిక దాదాపు పూర్తయింది. సువిశాల మైదానంలో తొలి రెండురోజులు ప్రతినిధుల సభ, చివరిరోజు బహిరంగ సభ, భోజనశాల, ముఖ్యమంత్రి సభ, ఆయన క్యాంపు కార్యాలయం ఇలా అన్నింటినీ సిద్ధం చేశారు. ప్రతినిధుల సభా వేదికపై దాదాపు 450 మంది కూర్చొనే విధంగా 164 అడుగుల వెడల్పున, 510 అడుగుల పొడవుతో నిర్మించారు. కింద 25వేల మంది కూర్చుని చర్చించేలా ఏర్పాట్లు– చేశారు. ఇప్పటికే పలువురు మంత్రులు కడప చేరుకున్నారు.

## గోదావరిలో 8మంది యువకుల గల్లంతు

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

**ఘటనపై చర్యలకు ఆదేశించిన మంత్రి వాసంశెట్టి**

కోనసీమ,మే26(సాక్ష్యం): కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. ఓ పెళ్లికి హాజరు అయ్యి తిరిగి వెళ్తుండగా.. గోదావరిలో సరదాగా గడపడానికి వెళ్లారు స్నేహితులు.. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన స్నేహితులు.. సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.. మొత్తం 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగగా.. వీరిలో ఎనిమిది మంది గల్లంతు అయ్యారు.. వీరిలో కాకినాడకు చెందిన నలుగురు శేరుల్లంకకు చెందిన మహేష్‌లు ఉన్నారు.. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు..ఎనిమది మంది యువకులు గల్లంతైన ఘటనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .. గల్లంతైన యువకుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అన్నారు.. యువకుల గల్లంతుపై అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. బాధిత కుటుంబాలకు ధైర్యంగా ఉండాలని అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ ధైర్యం చెప్పారు..

## మహానాడుకు నేతల సిద్ధం

**భారీగా తరలి రావాలన్న జివి**

గుంటూరు,మే 26(సాక్ష్యం): కడపలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అందుకు ముఖ్య నేతలు, కార్యకర్తలు బయలుదేరాలని గుంటూరు టిడిపి నేత, ఎమ్మెల్యే జివి ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహానాడు సన్నాహక కార్యక్రమంలో భాగంగా టీడీపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన వలన రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి గానే అసెంబ్లీలోకి అడుగుపెడతానన్న ఆయన శపథం నెరవేరిన క్రమంలో అధికారం దక్కించుకున్న తరవాత జరుగుతున్న తొలి సభ కావడంతో అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. సమస్యలపై మహానాడులో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# నేటినుంచి టిడిపి మహానాడు

**భారీగా ఏర్పాట్లు చేసిన తమ్ముళ్లు**

**పసుపుమయంగా మారిన కడప నగరం**

**తరలివచ్చిన మంత్రులు...నాయకులు**

**సభా ప్రాంగణంలో పారపట్టిన మంత్రి నిమ్మల**

**సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి సవిత**

**మూడ్రోజుల పండగ కోసం నేడు చంద్రబాబు రాక**

కడప,మే26(సాక్ష్యం): మాజీ సిఎం వైఎస్ జగన్ ఇలాఖాలో టిడిపి మహానాడుకు అంతా సిద్ధం అయ్యింది. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి, అధికారం వచ్చిన తరవాత జరుగుతున్న తొలి మహానాడు కావడంతో శ్రేణులు మంచి ఊపులో ఉన్నారు. వాతావరణం కూడా చల్లబడడం కలసివచ్చే అంశం.మహానాడు మే ఎండల్లో జరగడంతో ఉక్కపోతలు ఉండేవి. ముందే రుతుపవనాలు రావడంతో ఇప్పటికే వాతవారణం చల్లబడింది. దీంతో కడపలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27, 28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లకు ఆ పార్టీ శ్రీకారం పలికింది. తొలిరోజు జరిగే ప్రతినిధుల సభ జరగనుంది. మహానాడు సమీపిస్తుండటంతో కడపలో పసుపు పండగ వాతావరణం నెలకొంది. నగరాన్ని పసుపుమయం చేసే ప్రయత్నాల్లో స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లతోపాటు పాత బైపాస్ రోడ్డు ప్రాంతాలను తోరణాలు, ప్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. మహానాడు జరిగే ప్రాంగణం సమీప ప్రాంతాలన్నింటినీ హోర్డింగ్‌లతో నింపేశారు. అధికారం దక్కడంతో మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. తొలిరోజు ప్రతినిధుల సభతోపాటు రెండవ రోజు సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా తదనుగుణ ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులకుపైగా ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుండగా అవి తుదిదశకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి జరగబోయే టీడీపీ మహానాడుకు మంత్రులు కడపకు బయలుదేరి వెళున్నారు. ఇప్పటికే చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయాన్ని చాటుకున్నారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు.




మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ బయలుదేరారు మంత్రి. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు. మరోవైపు కడప జిల్లాలో మహానాడు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంత్రి నారా లోకేష్ మహానాడు వద్దకు రానున్నారు. అంతేకాకుండా ఇప్పటికే మంత్రులు, టీడీపీ నేతలు కడపకు చేరుకున్నారు. మంగళవారం కడప మహానాడుకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. నేటి నుంచి మూడు రోజుల మహానాడు జరగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు– చేశారు. కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణాలను ఏర్పాటు– చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలుకానుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. అలాగే రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు– పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని నివాళు లర్పించనున్నారు. ఆరు సూత్రాల్లో మిగిలిన నాలుగు సూత్రాలపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం తరువాత.. అధ్యక్షుడు ప్రసంగించనున్నారు. ఇక చివరి రోజు భారీ బహిరంగ సభను ఏర్పాటు– చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది రానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం

**త్వరలో సమగ్ర విధానంతో ముందుకు వస్తాం**

**పరిశ్రమ అభివృద్ధి కోసం అనేక చర్యలు**

**చిన్న థియేటర్లను రక్షించుకోవాల్సి ఉంది**

**పరిశ్రమ పెద్దలతో చర్చించడానికి సిద్ధం**

**మీడియా సమావేశంలోమంత్రి కందుల దుర్గేశ్**

రాజమహేంద్రవరం,మే26(సాక్ష్యం): అగ్ర కథానాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు'మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. 'మాకు ప్రభుత్వంతో సంబంధం లేదు. మా నిర్ణయాలు మేము తీసుకుంటాం' అంటున్న కొందరు, దానిని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. సోమవారం ఆయన రాజమహేంద్రవరంలో విలేకరుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైంది. త్వరలో సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన కొత్త పాలసీ తీసుకురాబోతున్నాం. సినిమా ఇండస్ట్రీ వారితో చర్చించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. సినిమా పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం ఎంతో సహకరిస్తోంది. ప్రస్తుతం సినిమా పరిశ్రమ, ఏపీ ప్రభుత్వం మధ్య నెలకొన్న పరిస్థితులపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ విషయం ఎందుకు తెరపైకి వచ్చింది. ఆ టాపిక్ బయటకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని తెలియజేయాల్సింది కదా! ఏడాదిగా ఏపీ ప్రభుత్వం ఏనాడైనా మీ సినిమాలకు ఇబ్బంది కలిగించిందా? సినీ నిర్మాతలు విడివిడిగా వచ్చి అడిగినా.. టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. సమష్టిగా రండి. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించుకుందాం. అల్లు అరవింద్‌గారి వ్యాఖ్యలు సహేతుకంగా ఉన్నాయి. ప్రస్తుతానికి థియేటర్ల బంద్ లేదన్నారు కాబట్టి, సమస్య సమసిపోయినట్టేనని అనవారు. త్వరలో సమగ్ర విధానం తీసుకుని వస్తామని అన్నారు. భవిష్యత్తులో ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై కార్యాచరణ అవసరం. పరిశ్రమకు తొలి నుంచి గౌరవమిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పుడూ చలన చిత్రాభివృద్ధి జరగాలని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఆ రోజుల్లోనే ఆయనకున్న పరిచయాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి సినిమా విడుదలకు సదరు నిర్మాతలు నా దగ్గరకు వచ్చి టికెట్ రేట్లు పెంచాలని కోరుతున్నారు. ఏ చిత్రం అయినా బడ్జెట్‌ను చూసి ధరలు పెంచమని అభ్యర్థిస్తున్నారు. మేము సంబంధిత శాఖతో మాట్లాడి చెబుతున్నాం. అందరూ ఓ విషయం అర్థం చేసుకోవాలి. పరిశ్రమకు సంబంధించిన అంశాలు సినిమాటోగ్రఫీశాఖ పరిధిలో ఉన్నప్పటికీ థియేటర్లు, టికెట్ ధరల పెంపును హోంశాఖ ముఖ్య కార్యదర్శి చూస్తారు. సినిమా రంగానికి సహకారం అందించాలని డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్ చెబుతూనే ఉన్నారు. తగిన సూచనలు సైతం చేస్తున్నారు. వాటికి అనుగుణంగా టికెట్ ధరల పెంపు విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం. అయితే, పెంచిన రేట్లపై కొందరు కోర్టులో పిల్ దాఖలు చేస్తున్నారు. దీంతో ప్రతి సినిమాకు ప్రిన్సిపల్ సెక్రటరీ లేక సంబంధిత శాఖకు చెందిన అధికారులు కోర్టుకు వెళ్లి సమాధానం చెప్పాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రేట్ల పెంపును ఆమోదించడానికి ఇబ్బంది పడుతున్నా.. సినిమా పరిశ్రమకు సహకరించాలనే ఉద్దేశంతో ఏడాది కాలంగా అనుమతులు ఇస్తున్నాం. అయితే, కొంతమంది 'మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం, బయట వారు ఎవరూ రావొద్దు' అంటున్నారు. అది అహంకార పూరితంగా అనిపిస్తోంది. ఎవరి



ప్రోద్భలంతో ఇలా అంటున్నారో తెలియదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అగ్ర హీరోలందరినీ పిలిచి ఏ విధంగా అవమానించిందో అందరం చూశాం. అప్పుడు మంత్రులుగా పనిచేసిన వారు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు– మాట్లాడుతున్నారు. 'సినిమా అనేది వ్యాపారమని, దానికి సంబంధించిన నిర్ణయాలు వాళ్లే తీసుకుంటారు' అని అంటున్నారు. అప్పుడు మీరు చేసిన నిర్వాకాలు ఏంటో అందరికీ తెలుసు. సినిమాకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ సహకారం ఏదో ఒక స్థాయిలో కచ్చితంగా ఉంటుంది. ఆ మాజీ మంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే.. అసలు మానవత్వం ఉందా?అనిపిస్తోంది. ఒక పోరాట యోధుడి కథతో రూపొందిన చిత్రం 'ఫ్లాప్ మూవీ' అంటున్నారు. సినిమా విడుదల కాకముందే స్టేట్‌మెంట్ ఇచ్చారంటే.. ఆయన ఎంతమంది కుటుంబాలతో ఆడుకున్నాడో అర్థమవుతోంది. బాధ్యత కలిగిన మంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇవి? ఎదుటి వ్యక్తి చనిపోవాలని కోరుకోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నావా? అసలు నీకు మానవత్వం ఉందా? ఇలాంటి వారే 'జంతు సమాన.. మూర్ఖత్వానికి నమూనా..' అని జంధ్యాలగారు ఎప్పుడో చెప్పారు. ప్రజలందరూ మీ చర్యలను గమనిస్తున్నారని మంత్రి అన్నారు.సినిమా రంగానికి సహకరిస్తున్నప్పుడు మీరు వచ్చి కలిస్తే సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాం. కలవటం, కలవకపోవటం వారి విజ్ఞతకే వదిలేశాం. వారు రాలేదని మేమెప్పుడైనా సినిమాలను అడ్డుకున్నామా? మనందరం కలిసి సమస్యలు పరిష్కరించుకుందామని నేను లేఖరాశాను. సినిమా ఇండస్ట్రీకి ఒక పాలసీ తీసుకొద్దామని అంటున్నాం. ఎగ్జిబిటర్లకు సమస్యలు ఉన్నాయి. సింగిల్ థియేటర్ల వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటివి పరిష్కరించుకోవడానికి ఓ విధానం తీసుకొస్తామని చెబుతున్నాం. అలాగే మల్టీప్లెక్స్‌లో టికెట్, తినుబండారాల ధరలపైనా విధి విధానాలు రూపొందించ బోతున్నాం. ఇందుకు సంబంధించి విచారణకు ఆదేశించాం. నివేదిక వచ్చిన తర్వాత దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వంలా కక్షసాధింపు చర్యలు మాత్రం ఉండవని కందుల దుర్గేష్ అన్నారు.మమ్మల్ని కలవ లేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని తాము ఇబ్బంది పెట్టలేదని ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సినీ ప్రముఖులు కలవలేదని తాము ఎప్పుడైనా పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా? అని ప్రశ్నించారు. హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ ముందు ప్రపంచంలో థియేటర్లో బంధు అనే విషయం ఎందుకు బయటకు వచ్చిందన్నారు. సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైన వైఖరి అని పేర్కొన్నారు. సినిమా విషయాలపై పరిజ్ఞానం లేని వారు మాట్లాడుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ ఫైర్ అయ్యారు. ఏపీ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి, సినీ రంగానికి సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పలు పరిణామాల గురించి మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. కొందరి మాటలు అహంభావపూరితంగా ఉన్నాయి. ప్రతిసారీ ఎవరో ఒకరు టికెట్లు– పెంచమని వస్తున్నారు, మేం ఓకే చేస్తున్నాం. ఆ వెంటనే ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారు. అధికారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అయినా మేం సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం మేం రేట్లు– పెంపునకు అనుమతిస్తున్నాం' అని అన్నారు. తెలుగు సినిమా పెద్దలు ఏపీ ప్రభుత్వాన్ని కలుస్తారా లేదా అనేది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం. మమ్మల్ని కలవలేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని ఇబ్బంది పెట్టలేదు. సినిమా టికెట్ల రేట్లకు సంబంధించి శాశ్వత విధానాన్ని ఏపీ ప్రభుత్వం రూపొందించబోతుంది. హరిహర వీరమల్లు విడుదలకు ముందే బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి వచ్చింది. బంద్ అనే విషయం ముందే తెలిసినా ఫిల్మ్ ఛాంబర్ ఎందుకు స్పందించలేదు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ముందుగానే స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఏపీ ప్రభుత్వాన్ని కలవాల్సిందని నిర్మాత అల్లు అరవింద్ ఇప్పుడు చెప్పడం హర్షణీయం. ఈ వ్యవహారం నుంచి వైసీపీ లబ్ధి పొందాలని చూస్తుందని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.

## వంశీకి వరుస షాక్‌లు

**నకిలీ ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ తిరస్కరణ**

**అస్వస్థతో గుంటూరు ఆస్పత్రిలో చికిత్స**

**భార్య పంకజశ్రీని అనుమతించని పోలీసులు**

విజయవాడ,మే26(సాక్ష్యం): వైఎస్సార్ కాంగ్రెస పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి.. ఇప్పటికే నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ను నూజివీడు కోర్టు కొట్టివేసింది.. మరోవైపు.. వల్లభనేని వంశీనీ రెండోసారి కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు పోలీసులు.. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వంశీని మూడు రోజులపాటు– కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు తాజాగా పిటిషన్ వేశారు.. ఇప్పటికే ఇదే కేసులో రెండు రోజుల పాటు వల్లభనేని వంశీని న్యాయస్థానం కస్టడీకి ఇచ్చింది.. అయితే, వంశీ సరిగా విచారణకు సహకరించక పోవటంతో మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు మరోసారి కోర్టు మెట్లు ఎక్కారు.. అయితే, పోలీసుల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన నూజివీడు కోర్టు.. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.. కాగా, ఇప్పటికే పలు కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ పొందారు వల్లభనేని వంశీ.. కానీ, చివరల్లో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో కోర్టు వల్లభనేని వంశీపై పీటీ– వారెంట్‌కు అనుమతి ఇవ్వడంతో కథ అడ్డం దిరిగింది.. ఇక, నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి రిమాండ్‌లో ఉన్న వల్లభనేని వంశీ పలుమార్లు అస్వస్థతకు గురయ్యారు.. మెరుగైన చికిత్స నిమిత్తం ఆయన్ను పోలీసులు గుంటూరు జీజీహెచ్‌కు



తరలించారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన ఇబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తుండగా.. ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు.. మరోవైపు.. ఈ విషయం తెలుసుకుని జీజీహెచ్‌కు చేరుకున్న వల్లభనేని వంశీ భార్య పంకజశ్రీని.. వంశీని కలిసేందుకు పోలీసులు అనుమతించలేదు.. దీంతో, ఆమె పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మరోవైపు.. నూజివీడు కోర్టులో వల్లభనేని వంశీకి చుక్కెదురైంది. వంశీ మోహన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు వల్లభనేని వంశీ.. అయితే, దీనిపై వాదనలు విన్న న్యాయమూర్తి.. బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. వంశీ ప్రస్తుతం ఇదే కేసులో అరె÷–టసై విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం విదితమే.. ఇకపోతే వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు పోలీసులు తీసుకొచ్చారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న వంశీకి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తీసుకొచ్చారు. వంశీ పోలీస్ కస్టడీలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ముందుగా కంకిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సోమవారం ఉదయం కంకిపాడు నుంచి గుంటూరు జీజీహెచ్‌లో చేర్చారు. వల్లభనేని వంశీ ఆరోగ్యపరిస్థితి తెలుసుకునేందుకు ఆయన భార్య పంకజశ్రీ గుంటూరు జీజీహెచ్‌కు వచ్చారు. వంశీని కలిసేందుకు పంకజశ్రీకి పోలీసులు అనుమతించలేదు. వైద్యం జరుగుతుందని, కలిసేందుకు వీలులేదని పోలీసులు స్పష్టం చేశారు. దాంతో పోలీసులతో వంశీ భార్య వాగ్వాదానికి దిగారు.

# రూ.10.75 కోట్లకు 18 బాల్స్

అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ 18వ సీజన్‌ను అద్భుతంగా ప్రారంభించినా, లీగ్ సెకండాఫ్ లో పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్ చేరలేకపోయింది. తొలి 4 మ్యాచ్‌లు వరుసగా గెలవడంతో ప్లేఆఫ్స్‌కు చేరుకునే మొదటి జట్టు ఢిల్లీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తర్వాత సీన్ రివర్ అయింది. ఐపీఎల్ వాయిదా పడిన తర్వాత మిచెల్ స్టార్క్ స్వదేశానికి వెళ్ళడం ఢిల్లీకి బిగ్ షాక్. ఢిల్లీ తన చివరి మ్యాచ్‌ను శనివారం పంజాబ్ కింగ్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచింది. కానీ అప్పటికే ఆ జట్టు ప్లే ఆఫ్ రేస్



నుంచి నిష్క్రమించింది. ఐపీఎల్ 2025 కోసం ఢిల్లీ క్యాపిటల్స్ భారత ఫాస్ట్ బౌలర్ టీ నటరాజన్‌ను ఏకంగా 10 కోట్ల 75 లక్షలకు కొనుగోలు చేసింది. ఇంత పెద్ద మొత్తం ఖర్చు చేయడానికి కారణం నటరాజన్ వారికి డెత్ ఓవర్లతో కీలకంగా మారి, ప్రత్యర్థుల భరతం పడతామని భావించారు. ఒక బౌలర్ టీ20లో మ్యాక్సిమం 4 ఓవర్లు వేయగలడు, కానీ ఢిల్లీ ఇంత పెద్ద పెద్ద మొత్తం వెచ్చించి తీసుకున్న బౌలర్ మొత్తం సీజన్‌లో 4 ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేదు. ఢిల్లీ క్యాపిటల్స్ టీ20 ఫార్మాట్‌కు సరిపోయే డెత్ ఓవర్ స్పెషలిస్టు నటరాజన్‌తో పాటు మిచెల్ స్టార్క్‌ను కూడా కొనుగోలు చేసింది. ఇద్దరు జట్టుకు ప్రధాన ఫాస్ట్ బౌలర్లు, జట్టు బౌలింగ్ భారాన్ని మోస్తారని అభిమానులు భావించారు. స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు, కానీ ఐపీఎల్ తాత్కాలిక వాయిదాతో అతను స్వదేశానికి వెళ్లి, తిరిగి రాలేదు. నటరాజన్ విషయానికొస్తే, మొత్తం సీజన్‌లో నట్టూ కేవలం 3 ఓవర్లు మాత్రమే వేశాడు. అతను కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఒకే ఒక మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ వేశాడు. మే 18న జరిగిన గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 3 ఓవర్ల స్పెల్ వేశాడు. 16 కంటే ఎక్కువ ఎకానమీతో ఏకంగా 49 పరుగులు ఇచ్చాడు. కాస్ట్లీ బౌలర్ అనుకుంటే.. జట్టు భారీ మూల్యం చెల్లించుకునేలా బౌలింగ్ చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ మ్యాచ్‌ను 10 వికెట్ల తేడాతో ఘోరంగా ఓడిపోయింది. జీటీ ఓపెనర్లు సాయి సుదర్శన్ 108 పరుగులు, శుభ్‌మన్ గిల్ 93 పరుగులు చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ 14 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లు గెలిచి, మరో 6 మ్యాచ్‌లు ఓడిపోయింది, ఒక మ్యాచ్ ఫలితం రాలేదు. 15 పాయింట్లతో ఢిల్లీ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో ముగించింది. శనివారం జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్ సమీర్ రిజ్వీ మ్యాచ్ మంచి ఇన్నింగ్స్ ఆడాడు. అతను 25 బంతుల్లో 58 పరుగులు చేశాడు. 207 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ 19.3 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో ఛేదించింది. సీజన్‌ను విజయంతో ముగించింది. గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. తొలి రెండు స్థానాల కోసం నెంబర్ గేమ్ కొనసాగుతోంది. ఎందుకంటే తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు క్వాలిఫయర్ 1 మ్యాచ్ ఓడినా, క్వాలిఫయర్ 2లో నెగ్గి ఐపీఎల్ ఫైనల్ చేరుకునే అవకాశం ఉంటుంది.

# చివరి దశకు ధోనీ కెరీర్

మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ వార్త మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రవిశాస్త్రి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రతి సంవత్సరం మైదానంలోకి తిరిగి దిగడం ఒక సవాలుగా మారిందన్నాడు ధోనీ. అతడి సారథ్యంలో చెన్నై జట్టు 5 ఐపీఎల్ ట్రోఫీలు సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య %ఖ్రూ% 2025లో 66వ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ కోసం %+ు% కెప్టెన్ శుభ్‌మన్ గిల్, %జూఖ% కెప్టెన్ ధోని కూడా వచ్చారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ధోని ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని



నిర్ణయించుకున్నారు. ధోని టాస్ సమయంలో పిచ్, వాతావరణం గురించి మాట్లాడిన తర్వాత తన జట్టు గురించి వివరించాడు. సీజన్ తో ముగిసినట్లేనా అని అడిగిన ప్రశ్నకు ధోనీ బదులిస్తూ.. తన శరీరం ఇంకా సహకరిస్తోందని, కానీ ప్రతి సంవత్సరం తిరిగి రావడానికి ఒక కొత్త సవాలు ఎదురవుతుంది. బాడీ మెయింటెనెన్స్ చాలా అవసరం. కెరీర్ చివరి దశలో ఉన్నానని నాకు తెలుసు. ఈ సమయంలో ఏ ఆటగాడికైనా ఇలాగే ఉంటుంది. జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించాను, 18 ఏళ్లు ఐపీఎల్ ఆడాను. అయితే శరీరం సహకరించేందుకు తన ఫిట్ నెస్ గురించి చూసుకున్న వారికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ సీజన్‌లో మొదట రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. రుతురాజ్ గాయంతో ఐపీఎల్ సీజన్ మధ్యలోనే వైదొలగడంతో ధోనీ చేతికి సీఎస్కే పగ్గాలు వచ్చాయి. వచ్చే సీజన్‌లో రుతురాజ్ మళ్ళీ %జూఖ% కెప్టెన్‌గా కనిపించవచ్చు. ధోనీ వచ్చే సీజన్ ఆడినా కెప్టెన్ గా మాత్రం అతడు ఉండడు. రుతురాజ్ లేక మరో ప్లేయర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అందుకే సీఎస్కే కెప్టెన్‌గా ధోనీ చివరి మ్యాచ్ ఆడేశాడని భావించవచ్చు. ఎంఎస్ ధోని వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడతాడా లేదా అనే దాని గురించి ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. తన శరీరం సహకరిస్తే వచ్చే సీజన్లో మళ్లీ మైదానంలో కనిపిస్తా అని ఇటీవల చెప్పాడు. మరో సీజన్ అంటే 8 నెలలు టైం ఉంటుందని, అప్పటికీ శరీరం సహకరిస్తే సీఎస్కే మేనేజ్‌మెంట్‌కు తన పరిస్థితి తెలియజేస్తానని ధోనీ స్పష్టం చేయడం తెలిసిందే.

## శ్రేయస్ కు అన్ని ఫార్మాట్లు

# ఆడే సత్తా ఉంది

### శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై సెహ్వాగ్

## సెలక్షన్ కమిటీపై సెహ్వాగ్ ప్రశ్నల వర్షం



వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ స్థానంలో టెస్టు సారథిగా శుభ్‌మన్ గిల్ పేరును ప్రకటించారు. ఫాం కోల్పోయి తంటాలు పడుతున్న రిషబ్ పంత్‌పై మేనేజ్మెంట్ నమ్మకం ఉంచి వైస్ కెప్టెన్సీ ఇచ్చింది. మరోవైపు భారత్ నుంచి రెండో ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్‌కు 8 ఏళ్ల తర్వాత జట్టు నుంచి పిలుపు వచ్చింది. యంగ్ ఓపెనర్ సాయి సుదర్శన్ సహాలు పలువురు యువ ఆటగాళ్లను జట్టులో చేర్చారు. అయితే, అనూహ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు ఇంగ్లాండ్ పర్యటించిన జట్టులో చోటు దక్కలేదు. అతడు అత్యుత్తమంగా ఆడుతున్నా ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నలు తలెత్తున్నాయి. అజిత్ అగర్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీని అభిమానులు, మాజీ క్రికెటర్లు సైతం అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై ప్రశ్నిస్తున్నారు. తాజాగా వీరేంద్ర సెహ్వాగ్ సైతం అయ్యర్ కు మద్దతుగా నిలిచి ప్రశ్నలు లేవనెత్తాడు. ఇంగ్లాండ్ పర్యటన నుంచి శ్రేయస్ అయ్యర్‌ను మినహాయించడంపై మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ బీసీసీఐని ప్రశ్నించాడు. టెస్ట్ జట్టులో అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై క్రికబజ్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఖచ్చితంగా అతనికి ఎక్కువ గుర్తింపు దక్కలేదు. పంజాబ్ జట్టును ఐపీఎల్ లో ముందుండి నడిపిస్తున్నాడు. గత సీజన్లో కోల్‌కతాను విజేతగా నిలిపాడు అయ్యార్. ఐపీఎల్ సీజన్ లో రాణించకపోవడంతో రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ దక్కలేదని మనోజ్ తివారి అన్నాడు. కానీ శ్రేయర్ అయ్యర్ సీజన్ అద్భుతంగా ఉంది. ఇటీవల భారత జట్టులో కం బ్యాక్ ఇచ్చాక మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు ఐపీఎల్‌లో అతను



పంజాబ్ కెప్టెన్ కూడా. అలాంటి బ్యాటర్ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఎందుకు ఆడలేడు? అతను ఖచ్చితంగా మూడు ఫార్మాట్లలోనూ ఆడగల ప్లేయర్" అని అన్నారు. ఐపీఎల్ సీజన్ 18లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్లలో శ్రేయస్ అయ్యర్ ఒకరు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 488 పరుగులు చేశాడు. 2014 తర్వాత సుదీర్ఘ కాలానికి మొదటిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అది అయ్యర్ కెప్టెన్సీలోనే జరిగింది. కనుక అయ్యర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయాల్సి ఉండేదన్నారు. మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు, ఆటగాళ్లను ఆ పర్యటనకు తీసుకెళ్లడం మంచిది. అప్పుడు వారు మంచి ప్రదర్శన చేసే అవకాశం ఉంది. తాను అయ్యర్‌ను అతన్ని టెస్ట్ జట్టులో ఉండాలని భావిస్తున్నను. ఇలాంటి ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు ఉంటే, ప్రత్యర్థి జట్టు టెన్షన్, భయం కలుగుతుంది. ఇంగ్లాండ్ ఓవర్ కు 6, 7 పరుగుల వేగంతో ఆడుతుంది. భారత జట్టు 4-5 పరుగులతో ఆడినా, వారిపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని సెహ్వాగ్ అన్నాడు. అయ్యర్ 2021లో టెస్ట్‌లో అరంగేట్రం చేశాడు. ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్‌తో తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ మధ్యలో అతను 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, వాటిలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతను ఒక శతకం, 5 అర్ధశతకాలు చేశాడు.

# జట్టులోకి తిరిగి రావడం గర్వంగా ఉంది

## కరుణ్ నాయర్ కీలక వ్యాఖ్యలు

ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ తన మనసులోని భావాలను బహిర్గతం చేశాడు. 2017లో చివరిసారి టెస్ట్ మ్యాచ్ ఆడిన తర్వాత జట్టులో స్థానం కోల్పోయిన నాయర్, ఇప్పుడు 2024-25 దేశవాళీ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో భారత జట్టులోకి తిరిగి వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో అత్యుత్తమ ఫామ్‌ను చూపించిన నాయర్, రంజీ ట్రోఫీలో తొమ్మిది మ్యాచ్‌ల్లో నాలుగు శతకాలు సహా 863 పరుగులు, విజయ్ హజారే ట్రోఫీలో ఎనిమిది ఇన్నింగ్స్‌లలో ఐదు శతకాలు సహా 779 పరుగులు చేసి తన అర్హతను నిరూపించాడు. ఈ ప్రదర్శనలే అతని మళ్లీ జాతీయ జట్టులోకి రావడానికి మార్గం సుగమం చేశాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌పై ఆరు వికెట్ల విజయంలో కీలకంగా 27 బంతుల్లో 44 పరుగులు చేసి జట్టును గెలుపు దిశగా నడిపిన నాయర్, మ్యాచ్ అనంతరం తన హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశాడు. "తిరిగి రావడం గర్వంగా ఉంది. చాలా సందేశాలు వచ్చాయి, చాలా ఆనందంగా ఉంది. ఈ పిలుపు కోసం నేను ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నాను. గత 12-16 నెలలుగా బాగా బ్యాటింగ్ చేస్తున్నాను. అదే ప్రక్రియను కొనసాగించాను. నేను చేస్తున్న పనులే చేస్తూ కొనసాగాను" అని అతను



చెప్పాడు. విదర్భ తరఫున రంజీ ట్రోఫీ గెలుపులో నాయర్ కీలక పాత్ర పోషించాడు. అతని బలమైన ప్రదర్శనకు ఫలితంగా, భారత జట్టులో తిరిగి స్థానం సంపాదించాడు. ఇంతకాలం తన ఫామ్‌ను నిరూపించేందుకు, తిరిగి పిలుపు కోసం ఎదురు చూసిన నాయర్ ఇప్పుడు తన ఆటతీరుతో మళ్లీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అంతేకాదు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే-ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయినా, చివరి మ్యాచ్‌లో గెలిచినందుకు నాయర్ ఆనందం వ్యక్తం చేశాడు. "మేము మంచి టీం, కానీ ఈ సీజన్‌లో మా అత్యుత్తమ ఆట తేలలేదు. అయినా ఈ రాత్రి గెలుపుతో మేము మంచి జట్టు అని నిరూపించుకున్నాం" అని నాయర్ అన్నారు. ఈ మ్యాచ్‌లో యువ ఆటగాడు సమీర్ రిజ్వీ తన తొలి ఐపీఎల్ అర్ధ సెంచరీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నప్పటికీ, మిడిల్ ఓవర్లలో కరుణ్ నాయర్ ఇచ్చిన మద్దతు జట్టుకు ఎంతో కీలకంగా మారింది. "టోర్నమెంట్‌లోకి నేను చాలా పరుగులతో వచ్చాను. ఆత్మవిశ్వాసంతో బంతిని బాగా హిట్ చేస్తున్నాను. కొచ్‌లు నా వద్ద ఎక్కువ సమయం కేటాయించారు, పెద్ద షాట్లు ఆడమని ప్రోత్సహించారు. దాంతో నేను దూకుడుగా షాట్లు ఆడగలగుతున్నాను" అని నాయర్ అన్నాడు. ఇక ఈ మళ్లీ భారత జట్టులోకి వచ్చి నిలిచే అవకాశం పొందాలంటే, నాయర్ తన నాణ్యతను ఇలాగే నిరూపిస్తూ కొనసాగించాల్సిందే. ఓ టైమ్‌లో ట్రిపుల్ సెంచరీ చేసినప్పటికీ టీమ్ నుండి తప్పించబడ్డ కరుణ్, ఇప్పుడు తనను నిరూపించుకునే మరో గొప్ప అవకాశాన్ని గట్టిగా పట్టుకోవాలని చూస్తున్నాడు.



# హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2025లో భాగంగా కోల్ కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజృంభించింది. బ్యాటింగ్‌తో భారీ టార్గెట్‌ను నిర్దేశించి బౌలింగ్‌లో కూడా అదరగొట్టింది. దీంతో కొండంత లక్ష్యాన్ని చేరుకోలేక కోల్ కతా చతికలపడింది. 168 పరుగులకే ఆలౌట్ అయింది. 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఇప్పటికే రెండు జట్లు కూడా ప్లేఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించింది సన్‌రైజర్స్ జట్టు. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (105లిబీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో దుమ్మురేపాడు. ట్రావిస్ హెడ్ (76బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదరగొట్టాడు. అభిషేక్ శర్మ (32బీ 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు కూడా మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (29బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కొండంత లక్ష్యఛేదన కోసం బరిలో దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు, 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మనీశ్ పాండే (37) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హర్షిత్ రాణా (34లి) పరుగులు రాబట్టాడు. ఓపెనర్ సునీల్ నరైన్ (31బీ 16 బంతులలో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) కాస్త దూకుడుగా ఆడినా దాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మాత్రం మలచలేకపోయాడు. అజింక్య రహానె (15), అంగ్‌క్రిష్ రఘువంశీ (14), రమణ్‌దీప్ సింగ్ (13), క్వింటన్ డాకాక్ (9), రింకు సింగ్ (9) తమ ఇన్నింగ్స్‌తో నిరాశపరించారు. రస్సెల్ గోల్డెన్ డకౌటయ్యాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్ష్ దూబే తలో మూడు వికెట్లు పడగొట్టారు. తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# కోహ్లీ, రోహిత్ ల అరుదైన లిస్టులో అభిషేక్ శర్మ

సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో గౌరవనీయమైన మైలురాయిని చేరుకున్నారు. మే 25న అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆయన ఐపీఎల్‌లో తన 100వ సిక్సర్‌ను బాది, లీగ్ చరిత్రలో ఈ ఘనతను సాధించిన అరుదైన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న %ూా=ు% జట్టు, ట్రావిస్ హెడ్ తో కలిసి అభిషేక్ శర్మ 92 పరుగుల అద్భుతమైన తొలి వికెట్ భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో, జట్టు మంచి ఆరంభాన్ని పొందింది. అభిషేక్ 16 బంతుల్లో 32 పరుగులు చేయగా, ఇందులో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ సిక్సర్లలు రెండు సునీల్ నరైన్ బౌలింగ్‌పై వచ్చింది, ఇవి అతనికి వ్యక్తిగతంగా 100వ సిక్సర్లగా నిలిచాయి. 75వ ఐపీఎల్ ఇన్నింగ్స్‌లోనే ఈ మైలురాయిని అధిగమించిన అభిషేక్, ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో 100 సిక్సర్లు బాదిన ఆటగాళ్లలో 41వ ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో ఇప్పటికే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజులు ఉన్నారు.
అంతేకాకుండా, అభిషేక్ ఆ జాబితాలో చోటు సంపాదించడం యువ ఆటగాళ్లకు స్ఫూర్తిదాయకం. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడు క్రిస్ గేల్ కాగా, అతని పేరిట మొత్తం 357 సిక్సర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ 297 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నారు, త్వరలోనే 300 సిక్సర్ల మైలురాయిని అధిగమించే అవకాశం ఉంది. ఇలాంటి ఘనతలు అభిషేక్ శర్మ క్రికెట్‌లో చేస్తున్న అభివృద్ధిని సూచిస్తాయి. వయసులో చిన్నవాడైనప్పటికీ, అతని ఆటతీరులో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, దూకుడు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఓపెనర్‌గా నిలదొక్కుకున్న అభిషేక్, వరుసగా చక్కటి ప్రదర్శనలతో జట్టును విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మైదానంలో అతని బ్యాటింగ్ దూకుడు మాత్రమే కాదు, సాధించిన రికార్డులు కూడా తను భారత క్రికెట్ భవిష్యత్తు కోసం ఎంత ఖచ్చితమైన ఆటగాడో నిరూపిస్తున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్‌ను హై తో ముగించిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆదివారం ఢిల్లీలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఫిరోజ్ షా కోట్లా మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, హెన్రిచ్ క్లాసెన్ విజృంభించడంతో 110 పరుగుల భారీ తేడాతో గెలిచింది. క్లాసెన్ కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించి, తన సునాయాసమైన శైలిలో 105 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతనికి తోడుగా ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా అద్భుతంగా ఆడి 40 బంతుల్లో 76 పరుగులు చేసి 'ఆరెంజ్ ఆర్మీ'కి శక్తివంతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. ఈ జోడి ప్రదర్శనతో 20 ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది. ఇది మొదటి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై చేసిన 286 పరుగుల తర్వాత రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం, ట్రావిస్ హెడ్ స్థిరత గెలుపుకు మూలస్థంభాలుగా నిలిచాయి.



# 'షష్టిపూర్తి' లాంటి చిత్రాలను డైరెక్ట్ చేయడం కంటే ప్రొడ్యూస్ చేయడం చాలా కష్టం: దర్శకుడు పవన్ ప్రభ



డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన ప్రధాన పాత్రల్లో రూపేశ్ హీరోగా, నిర్మాతగా మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకంపై పవన్ ప్రభ తెరకెక్కించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ మూవీలో ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రను పోషించారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతోన్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో దర్శకుడు పవన్ ప్రభ 'షష్టిపూర్తి' గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..

★ నేను హోటల్ మేనేజ్మెంట్ చేశాను. మా ఇంట్లో అంతా ట్రెడిషనల్ సింగర్సే ఉంటారు. నాకు చిన్నతనం నుంచే సినిమాలపై మక్కువ ఏర్పడింది. సినిమాలతోనే మనం మంచిని చెప్పగలమని నమ్ముతాను. అలా నేను చివరకు ఇండస్ట్రీలోకి వచ్చాను. 'ఫిట్టింగ్ మాస్టర్' సినిమాకు డైరెక్షన్ టీంలో పని చేశాను. ఆ సినిమాలో ఓ చోట, ఓ చిన్న సీన్‌లో కూడా నేను కనిపిస్తాను.

★ సినిమా విషయంలో నాకు చాలా గ్యాప్ వచ్చింది. ఇన్నేళ్లలో సినిమా అంటే ఏంటో ఇంకా నేర్చుకున్నాను. నేను ఈ 'షష్టిపూర్తి' గురించి చాలా చోట్ల తిరిగాను. ఇళయరాజా గారు కావాల్సిందే అని ముందు నుంచీ ఫిక్స్ అయ్యాను. ఇళయరాజా గారు ఎలా వస్తారు? అని చాలా మంది అంటుండేవారు. ఫ్యామిలీ డ్రామాకు ఎక్కువ క్యాస్టింగ్ కావాల్సి ఉంటుంది. ఇలాంటి చిత్రాలకు డేట్లు అడ్జస్ట్ అవ్వాలి.. షూటింగ్‌కి టైం పడుతుంది. కానీ నేను ఈ సినిమానే చేయాలని ఫిక్స్ అయ్యాను. అందుకే ఇన్నేళ్లు పట్టింది.

★ మాది చాలా పెద్ద ఉమ్మడి కుటుంబం. నాకు అందరి ప్రేమ తెలుసు. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, పిన్నమ్మ, పెద్దమ్మ, మేనత్త ఇలా అందరి మధ్య పెరిగాను. కానీ ఇప్పుడు కొందరికి అమ్మానాన్నలు కూడా బరువు అవుతున్నారు. నడి రోడ్డు మీద వారిని వదిలేస్తున్నారు. అమ్మానాన్నల గొప్పదనాన్ని, ప్రేమ విలువను చెప్పాలనే ఉద్దేశంతోనే 'షష్టిపూర్తి'ని తీశాను. ఇప్పటి వరకు 'షష్టిపూర్తి' గురించి చూసిన దాని కంటే మే 30వ తేదీని మీరు సర్ ప్రైజ్ అయ్యే అంశాలెన్నో సినిమాలో ఉంటాయి.

★ 'షష్టిపూర్తి' విషయంలో నేను ముందు నుంచీ చాలా క్లారిటీతో ఉన్నాను. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారిని నేను మళ్లీ రెండో టేక్ అని అడగాలంటే ఎంత ధైర్యం కావాలి. ఎందుకు అని వారు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పేలా, క్లారిటీ ఇచ్చే స్థాయిలో నేను ప్రిపేర్ అవ్వాలి. అసలు వాళ్లు ఎలా చేయాలో చెప్పే స్థాయిలో నేను ఉండాలి. వాళ్లని యంగ్ లుక్‌లోకి తీసుకెళ్లి.. మళ్లీ ఓల్డ్ లుక్‌లోకి తీసుకు వచ్చాను. ఓ స్ట్రిక్ట్ మదర్ ఎలా ఉంటారో అలానే చూపించాను. ఓ జోవియల్ ఫాదర్ ఎలా ఉండాలో అలా రాజేంద్ర ప్రసాద్ గారిని చూపించాను.

★ 'షష్టిపూర్తి' ట్రైలర్‌ను అందరూ మెచ్చుకుంటారు. సినిమాలో ఏదో విషయం ఉందని అంతా అంటున్నారు. మరీ ముఖ్యంగా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ గురించి మాట్లాడుతున్నారు. అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ చిత్రంలో కొంత వింటేజ్ పార్ట్ కూడా ఉంటుంది.

★ 'షష్టిపూర్తి' లాంటి ఎమోషనల్ డ్రామాకి, తల్లిదండ్రుల సెంటిమెంట్ మీద రాసుకున్న కథకు మ్యూజిక్ చాలా ప్రాధాన్యం. అందుకే నేను ఈ చిత్రానికి ఇళయరాజా గారు కావాలని అనుకున్నాను. ఈ కథ మొత్తాన్ని గోదావరి ప్రాంతంలోనే తీశాను. ఈ కథను ముందుగా రూపేశ్ గారికి చెప్పాను. ముందుగా ఆయనకు సినిమాను నిర్మించే ఆలోచన లేదు. కానీ ఈ కథను విన్నాక మొత్తం తన భుజాన వేసుకున్నారు. ఆయన వల్లే ఇళయరాజా గారిని కలిశాను. ఈ కథను రాజా గారు విన్నారు. గోదావరి ఒడ్డున ఈ కథ ఉంటుంది.. అలాంటి కథకు మీరే మ్యూజిక్ ఇవ్వాలని చెప్పాను. ఆయన గురించి బయట వినేవన్నీ తప్పు. ఆయన మాకు ఒక పాట కోసం ఎన్నో ట్యూన్లు ఇచ్చారు. ఆయన కంపోజ్ చేస్తుంటే మేకింగ్ వీడియోల్ని కూడా తీశాం.

★ పాటల సిట్యువేషన్‌ను తీసేసి కథను చెప్పమని ఇళయరాజా గారు అన్నారు. ఎక్కడ పాట రావాలో నేను చెబుతాను అని ఆయనే చెప్పారు. ఇక ఫస్ట్ కంపోజిషన్ కోసం మళ్లీ వెళ్లాం. సిట్యువేషన్ చెప్పిన వెంటనే హార్మోనియం మీద పల్లవి ప్లే చేసి వినిపించారు. 'ఇది సరిపోతుందా? మీరు ఆశించిన ట్టుగా ఉందా? ఇంకా ఏమైనా ట్రై చేద్దామా?' అని ఇళయరాజా గారు అన్నారు. ప్రతీ పాటకు మాకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు. అన్ని పాటల్ని క్షణాల్లో కంపోజ్ చేసి ఇచ్చారు. చైతన్య ప్రసాద్ గారు, రెహమాన్ గారు, కీరవాణి గారు ఈ చిత్రానికి మంచి పాటలు రాశారు.

★ చైతన్య ప్రసాద్ గారు మూడు పాటలు, రెహమాన్ గారు మూడు పాటలు అని ముందు అనుకున్నాను. ట్యూన్స్ విన్నాక నా అభిప్రాయం మారింది. కీరవాణి గారి లాంటి వారు రాస్తే బాగుంటుందని అనిపించింది. అదే విషయాన్ని రూపేశ్ గారికి, చైతన్య ప్రసాద్ గారికి చెప్పాను. ఇళయరాజా గారి సంగీత సారథ్యంలో కీరవాణి గారు పాట రాయడం అంటే చాలా మంచి విషయం అవుతుంది అని చైతన్య ప్రసాద్ గారు అన్నారు. అలా కీరవాణి గారిని అప్రోచ్ అయ్యాం. ఆయన కూడా వెంటనే ఒప్పుకున్నారు. ఇదంతా నా అదృష్టం.

★ రూపేశ్, ఆకాంక్ష ఇద్దరూ అద్భుతంగా నటించారు. రూపేశ్ కారెక్టర్‌లో చాలా షేడ్స్ ఉంటాయి. ఆకాంక్ష అచ్చమైన తెలుగమ్మాయి పాత్రలో కనిపిస్తారు. ఆమె పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఈ సినిమా తరువాత ఆమెకు మరింత మంచి భవిష్యత్తు ఉంటుంది.

★ 'షష్టిపూర్తి' అనేది పూర్తిగా కల్పిత చిత్రమే. ఇందులో ఉండే పాత్రల్లా బయట బతకలేరు. రాజేంద్ర ప్రసాద్ గారు పోషించిన పాత్ర బయట కనిపించదు. ఇలాంటి కథను నమ్మి పెట్టుబడి పెట్టడం అంటే మామూలు విషయం కాదు. మనం కథను చెప్పేటప్పుడు.. మనం ఏం ఫీల్ అవుతామో.. అవతల ఉన్న నిర్మాత కూడా అదే ఫీల్ అయితే సినిమా ముందుకు వస్తుంది. ఇలాంటి చిత్రాల్ని డైరెక్ట్ చేయడం కంటే ప్రొడ్యూస్ చేయడం కష్టం. మంచి ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా మా 'షష్టిపూర్తి' రాబోతోంది. కొన్ని రోజుల పాటు ఈ చిత్రం అందరినీ వెంటాడుతూ ఉంటుంది. నా చిత్రం పెరుగన్నం లాంటిది. సెన్సార్ వాళ్లు మా చిత్రానికి ఒక్క కట్ కూడా చెప్పలేదు.

★ 'షష్టిపూర్తి' తరువాత కొన్ని ప్రాజెక్టులు రెడీగా ఉన్నాయి. కథలు సిద్ధంగానే ఉన్నాయి. అన్ని వివరాల్ని త్వరలోనే ప్రకటిస్తాను. ఈ చిత్రంతో మాత్రం నేను ఎంతో నేర్చుకున్నాను. అది నాకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది.

## వర్జిన్ బాయ్స్: యూత్ ని ఫిదా చేస్తున్న పెదవుల తడి సాంగ్!



త్వరలో విడుదల కానున్న 'వర్జిన్ బాయ్స్' సినిమా ఆసక్తి రేపుతుంది. ఇటీవల విడుదలైన టీజర్ ఎంతగానో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ సినిమాలోని 'పెదవుల తడి' పాట విడుదల అయ్యింది. ఇది యువత హృదయాలను కట్టిపడేసేలా ఉంది. పూర్ణ చారి రాసిన లిరిక్స్ చాలా బాగున్నాయి. ఆదిత్య ఆర్ కె గొంతులోని మాయాజాలం పాటకు ప్రాణం పోసింది. అతని గాత్రంలోని భావోద్వేగం, యువతీయువకుల ప్రేమ ఊహలను పట్టిస్తూ, పాటను మరింత ఆకర్షణీయంగా చేసింది. స్మరణ్ సాయి సంగీతం ఈ పాటకు యవ్వన శక్తిని, శృంగార హంగ్‌ను జోడించింది.

వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ పాటను అందంగా మలిచింది. నటీనటుల కెమిస్ట్రీ స్క్రీన్‌పై చక్కని రొమాంటిక్ వైబ్‌ను సృష్టించింది. ఈ పాట యువత ఆలోచనలు, భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ, సినిమా యొక్క రొమాంటిక్ కామెడీ & సెంటిమెంటల్ జోనర్‌కు సరిగ్గా సరిపోయింది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ పాటకు స్ఫురణను, లయను అందించి, ప్రతి ఫ్రేమ్‌ను ఆకర్షణీయంగా మలిచింది. లిరిక్స్‌లో పూర్ణ చారి యువత హృదయాలను తాకే సున్నితమైన పదాలను ఎంచుకున్నారు. ఈ పాటలోని దృశ్యాలు రాజ్ గురు ఫిలిమ్స్ బ్యానర్ నాణ్యమైన నిర్మాణ విలువలను ప్రతిబింబిస్తాయి. ఇవి యువత ఆకర్షణను, ఆధునిక జీవనశైలిని సమర్థవంతంగా చూపించాయి. మొత్తంగా, 'పెదవుల తడి' ఒక రిఫ్రెషింగ్, ఎనర్జిటిక్ ట్రాక్ గా రొమాంటిక్ వైబ్‌ను ఇస్తుంది. నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ..''వర్జిన్ బాయ్స్' యువత ఆలోచనలను, భావోద్వేగాలను ప్రతిబింబించే చిత్రంగా నిలుస్తుందని అన్నారు. ఈ సినిమాకి సంబంధించి సరికొత్త కాన్సెప్ట్ తీసుకొచ్చామని, దాన్ని త్వరలో ప్లాన్ చేస్తామని అన్నారు.

## అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్



హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మాయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ఫ్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు– 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.



## వింధ్య గోల్డ్ - సిల్వర్ బార్ ఛాలెంజ్‌లో హీరోయిన్ ధన్య బాలకృష్ణ సందడి

### శరత్ సిటీ మాల్‌లో కలర్‌ఫుల్ ఈవెంట్

హైదరాబాద్: నగరంలోని ప్రముఖ షాపింగ్ హబ్ శరత్ సిటీ మాల్ (AMB Mall కొండాపూర్)లో వింధ్య గోల్డ్ (Viindya Gold) – సిల్వర్ బార్ ఛాలెంజ్ ఈవెంట్‌కు హీరోయిన్ ధన్యబాలకృష్ణ హాజరై సందడి చేశారు.

ఈ సందర్భంగా ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ, "వింధ్య గోల్డ్ పర్చేజ్ ప్లాన్ ఒక బంగారు భరోసా లాంటిది. నాణ్యమైన ఆభరణాలతో పాటు ఈ ఛాలెంజ్ వంటి ఆకర్షణీయ కార్యక్రమాలు కస్టమర్లకు సరికొత్త అనుభవాన్ని అందిస్తున్నాయి. ఇలాంటి ఈవెంట్స్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది," అని అన్నారు. ఆమె సందర్శకులతో కలిసి ఛాలెంజ్‌లో పాల్గొని, వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గోల్డ్ – సిల్వర్ బార్ ఛాలెంజ్‌లో సందర్శకులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఛాలెంజ్‌లో విజేతలకు బంగారు, వెండి నాణేలు బహుమతులుగా అందజేయడం ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆభరణాల్ని అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న వింధ్య గోల్డ్, ఈ కార్యక్రమం ద్వారా తమ బ్రాండ్ విశ్వసనీయతను మరింత బలోపేతం చేసింది. భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## హిట్ కొట్టాలని అందరూ గట్టిగా కోరుకుంటున్నారు

మే 30న ఎవరినీ డిసప్పాయింట్ చేయకుండా హిట్టు కొట్టేస్తారు. ఈ సినిమా నా కెరీర్లో చాలా స్పెషల్. చాలా అరుదుగా ఇంతమంది యాక్టర్లతో వర్క్ చేసే అవకాశం దొరుకుతుంది. సినిమాని ఇంత గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేసిన నిర్మాతకి నిర్మాత రాధా మోహన్ గారికి థాంక్యూ. డైరెక్టర్ విజయ్ గారి విజన్ ప్రతి ఫ్రేమ్ లో తెలుస్తుంది. కచ్చితంగా ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుంది'అన్నారు

దివ్య మాట్లాడుతూ... ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఇంత మంచి స్టార్ కాస్టింగ్ ఉన్న సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా జర్నీ చాలా ఎంజాయ్ చేశాను. చాలా కష్టపడి ఈ సినిమా చేసాం అందరూ కూడా సినిమాని సపోర్ట్ చేసి బిగ్ సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ సంపత్ నంది మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నిర్మాత రాధా మోహన్ గారు తమిళ్ గరుడన్ సినిమా చూడమని చెప్పారు. అందులో ఎమోషన్ నాకు చాలా నచ్చింది. మంచి కాస్టింగ్ సెట్ అయితే చాలా బాగుంటుందని చెప్పాను. కానీ ఇంత మంచి కాస్టింగ్ సెట్ అవుతుందని నేను అనుకోలేదు. ముగ్గురు హీరోలు కూడా చిన్న వయసులోనే చాలా కష్టాలు చూసి నిలబడ్డారు. ముగ్గురిలో నాకు ఒక ఫోర్స్ కనిపిస్తుంది. ముగ్గురిని ఒక ఫ్రేమ్ ఫ్రేమ్ లో చూస్తుంటే తెలియని ఫోర్స్ కనిపిస్తోంది. అది థియేటర్స్ లో అందరికీ కనెక్ట్ అవుతుందని, ఆ ఎమోషన్ ఈ సినిమా సక్సెస్ కి కారణం అవుతుందని నమ్ముతున్నాను. తప్పకుండా ఈ సినిమాని అందరూ థియేటర్స్ లో చూడండి. మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు


మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల మాట్లాడుతూ... అందరికి నమస్కారం. నిర్మాత రాధా మోహన్ గారికి థాంక్యూ. సినిమాకి కావాల్సింది ఇచ్చారు. మా మ్యూజిక్ టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. డైరెక్టర్ విజయ్ తో కలిసి వర్క్ చేయడం ఎప్పుడూ గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఇది మా మూడో సినిమా. ఇది చాలా ఇంపార్టెంట్ ఫిలిం. నన్ను నమ్మి ఇత పెద్ద మూవీ ఇచ్చినందుకు విజయ్ కి నిర్మాతలకు హీరోలకు థాంక్యూ. ఈ సినిమా ఆల్బమ్ ని బ్లాక్ బస్టర్ చేసిన ఆడియన్స్ కి థాంక్యూ. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది.

యాక్టర్ అజయ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఫ్రెండ్స్ అందరం కలసి ఈ సినిమా చేసినట్లుగా అనిపించింది. డైరెక్టర్ విజయ్ ఏడీగా ఉన్నప్పటి నుంచి పరిచయం. మా ముగ్గురు హీరోల కోసం ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. సినిమా అద్భుతంగా వచ్చింది. నిర్మాత రాధమోహన్ గారు చాలా పాషన్ తో నిర్మించారు. ఆడియన్స్ ఒక బ్లాక్ బస్టర్ సినిమా చూడబోతున్నారు'అన్నారు. సినిమా యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

## సంగీత్ శోభన్ మిస్టరీ ఎంటర్‌టైనర్ 'గ్యాంబ్లర్స్' టీజర్ విడుదల



మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో కథానాయకుడిగా అందరి హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యూత్‌ఫుల్ క్రేజీ హీరో సంగీత్ శోభన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కేసీఆర్ ఫేమ్ రాకింగ్ రాకేష్ పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, , జస్వికా, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు ఈ సినిమాను రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌చేస్తున్నారు. కాగా ఈ చిత్రం టీజర్ ను సోమవారం విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "ఇదొక మిస్టరీ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో కొత్త సంగీత్ శోభన్‌ను చూడబోతున్నారు. ఆయన నటనలోని మరో కోణాన్ని ఆవిష్కరించే చిత్రమిది. చిత్రంలో ఉండే థ్రిల్లింగ్ అంశాలు, ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరు స్తాయి. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయి. ఇటీవల కేసీఆర్ చిత్రంతో అందరి ప్రశంసలు అందుకున్న రాకింగ్ రాకేష్ ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్రను పోషిస్తున్నాడు. ఆయన పాత్ర కూడా అందర్ని అలరించే విధంగా ఉంది| అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ "మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో సంగీత్ శోభన్‌కు యూత్‌లు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన గత చిత్రాలకు పూర్తి భిన్నమైన పాత్రను ఆయన ఇందులో చేస్తున్నారు. కొత్తకాన్సెప్ట్‌తో పూర్తి థ్రిల్లింగ్ అంశాలతో రూపొందిన ఈ గ్యాంబ్లర్స్ తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. సంగీత్ శోభన్, ప్రశాంతి చారులింగ, రాకింగ్ రాకేష్ పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, జస్వికా, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు, ఛత్రపతి శేఖర్, సూర్య భగవాన్ దాస్ తదితరులు నటిస్తున్నారు.



## సంక్రాంతి కానుకగా 'అనగనగా ఒక రాజు'

ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వినోదభరిత చిత్రం 'అనగనగా ఒక రాజు' సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న థియేటర్లలో అడుగుపెట్టనుంది.

తనదైన ప్రత్యేక కామెడీ టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న బ్లాక్ బస్టర్ మెషిన్ నవీన్ పొలిశెట్టి మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే చిత్ర బృందం విడుదల చేసిన మోషన్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంతో నవీన్ పొలిశెట్టి థియేటర్లలో నవ్వుల పండుగను తీసుకురాబోతున్నాడని మోషన్ పోస్టర్ తోనే అర్థమైంది.తెలుగు సినీ అభిమానులు సంక్రాంతి పండుగను సినిమా పండుగలా భావిస్తుంటారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో ఫ్యామిలీ ఎంటర్టైనర్ లకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ ఉంటుంది. ఈ క్రమంలోనే పండుగకి సరైన సినిమాగా 'అనగనగా ఒక రాజు' వచ్చే సంక్రాంతికి థియేటర్లలో అడుగుపెట్టనుంది.తెలుగు సినీ పరిశ్రమలో వరుస విజయాలతో దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి 'అనగనగా ఒక రాజు'లో నవీన్ పొలిశెట్టికి జోడిగా నటిస్తున్నారు. ఈ చిత్రం మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రేక్షకులను సరికొత్త వినోదాన్ని అందించేలా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు.మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. పండుగ రుచికి సరిగ్గా సరిపోయేలా ఆయన తనదైన మ్యూజిక్ తో మరోసారి మ్యాజిక్ చేయనున్నారు.

ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ సంస్థలు కొన్నేళ్లుగా వరుస ఘన విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన 'డాకు మహారాజ్' బ్లాక్ బస్టర్ గా నిలిచింది. 2026 సంక్రాంతికి 'అనగనగ ఒక రాజు'తో మరో పండగ విజయాన్ని ఖాతాలో వేసుకోవడానికి సిద్ధమవుతున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO: APTEL/2012/46756